అందమైన రకాలు
సీ. మోహన్ రావు
సారీ మందిర్
షాప్ నం. 9-10, అరండల్ కాంప్లెక్స్
ఫోన్: టెలిఫోన్ ఎక్స్‌చేంజ్, విజయవాడ-2

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment – హైదరాబాదు – ఆదివారం – 4-5-1986 – సంపుటం: 73 – సంచిక: 31 – పుటలు: 10 – వెల: 80 పైసలు – ★ HYDERABAD EDITION

DAYAL INK
దయాల్ ఇంక్
BEST FOR ANY QUALITY PENS
DAYALBAGH INK FACTORY
KAKINADA: 9. (A.P.)

ముస్లిం వధూవరులు కోరితే సివిల్ పిసి వర్తింపు : బిల్లుకు అధికార సవరణ

న్యూఢిల్లీ, మే 3

వివాదాస్పదంగా పరిణమించిన ముస్లిం మహిళల హక్కుల పరిరక్షణ బిల్లు ఎలాంటి ఒడుదుడుకులకూ గురికాకుండా లోక్‌సభలో ఆమోదించే నేపథ్యంలో అధికార కాంగ్రెసు పలువర్గాలు తీసుకొంటున్నది.

బిల్లును ప్రతిపక్షాలవారు వ్యతిరేకిస్తున్నారన్నది అందరికీ తెలిసిన విషయమే. అయితే స్వపక్షం నుంచి అప్రతులు కనపడకుండా చూడటానికి పాలకపక్షం బిల్లుకు పార్టీ సభ్యుల మద్దతును పెద్ద ఎత్తున కూడగట్టటానికి ప్రయత్నాలు ప్రారంభించింది.

మే 5వ తేదీన ఈ బిల్లు లోక్‌సభచాన్ని విషయాన్ని నిర్ధయించడానికి పరిశీలనకు స్వీకరించబడినప్పుడు ప్రతి పక్షాల విమర్శను ఎదుర్కొనటానికిపాలక పక్షంలోని పదిమంది ప్రముఖులు ఎంపిక చేయబడ్డారు.

ఇలా ఎంపిక చేయబడిన పార్లమెంటేరియన్‌లను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి తమ కార్యాలయానికి పిలిచి ఎవరు ఎప్పుడు ఏమి మాట్లాడాలి, ప్రతిపక్షాల విమర్శలకు ఎలా సమాధానమివ్వాలి మున్నగు విషయాలనుతెల్పించారు.

అర్థవంతమైన చర్చ జరిపి ఆమోదించనున్న బిల్లును వ్యాపారపరంగా ఆమోదింపచేయటానికి ఎవరూ ఏ పాత్ర నిర్వహించ బిల్లును లోక్‌సభ సోమవారంనాడు చర్చకు తీసుకున్నప్పుడు పార్టీ సభ్యులందరూ సభలోవుండేట్లు చూడటానికి, బిల్లును ఆమోదింపచేయటానికి కూడా పార్టీ నాయకత్వం చర్యలు తీసుకుంది.

లోక్‌సభలోని కాంగ్రెస్‌పార్టీ సభ్యులందరూ శుక్రవారానికే ఢిల్లీలోవుండాలని 5వ తేదీన బిల్లు పరిశీలనకు వచ్చేటప్పుడు సభలో వుండాలని, బిల్లు ఆమోదించబడటానికి ఎంత వేచివుట్టినా అంతిసేపూ సభలో వుండి అనుకూలంగా ఓటుచేయాలని విప్ జారీచేయబడింది.

ఇంతవరకూ ఏ బిల్లు విషయంలోనూ కాంగ్రెస్ పార్టీ యింత పెద్ద ఎత్తున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేదు.

కొద్ది మంది సీనియర్ నాయకులు బిల్లుపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేసినా వారి సంఖ్య అంత పెద్దదేమీ కాదు. మరికొంత మంది సభ్యులు పార్టీ సమావేశంలో తమ వ్యతిరేకతను తెలిపారు. కాని బిల్లు ఆమోదించబడటం రాజీవ్‌గాంధీ అభీష్టమని వారికి తెలియచేయటంతో ఆ వ్యతిరేకత అంతటతో సమసిపోయింది.

కొందరు సీనియర్ నాయకులను పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పూనుకున్నారనే కారణంపై బహిష్కరించిన లేక సస్పెండ్ చేసిన తదుపరి పైతం పార్టీ బలం చెక్కుచెదరలేదన్న విషయాన్ని వివరణ చేయటం విమర్శకులే ఇలాంటి ముందుజాగ్రత్త చర్యలను నాయకత్వం తీసుకుంటున్నదని భావిస్తున్నారు.

రాజీనామాకు బర్నాలా తిరస్కృతి

చండీగఢ్, మే 3

స్వరాలయంలో పోలీసు చర్యను సమర్థించేదాకా ముఖ్యమంత్రి రాజీనామా చేయాలంటూ చేసిన డిమాండును శ్రీ సురజిత్ సింగ్ బర్నాలా తిరస్కరించారు. ప్రకటనవిధిగా ఎన్నికయిన తాను ఎవరికు రాజీనామా చేయాలని ఆయన విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు.

అకాలీదళ్ (ఎల్) లెజిస్లేచర్ పార్టీలో తనకిప్పటికీ పూర్తి మెజారిటీ వుందని శ్రీ బర్నాలా స్పష్టం చేస్తూ, తన వెంట 90 మంది ఎమ్మెల్యేలు వున్నారని అన్నారు. వీరిలో 40 మంది యిప్పటికే తనతో పాటు వుండటం మీద గవర్నర్ చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి ఖచ్చితత్వాన్ని శంకించేవి అని వివరించారు.

పార్టీ కార్యవర్గం నుంచి రాజీనామా చేసిన శ్రీ జి. ఎస్. తోహ్రా నమ్మినబంట్లుగా చెప్పుకునే యిద్దరు మంత్రులు శ్రీ బల్వంత్ సింగ్ భాల్వా (ఆరోగ్యశాఖ), మేజర్ సింగ్ ఉబోక్ (రెవెన్యూ మంత్రి)లు యిప్పుడు యిక్కడే వున్నారని ఆయన వారిని చూపించారు.

పోలీసుచర్యను వ్యతిరేకించి పంజాబ్ మంత్రులందరు శ్రీ బర్నాలా మంత్రి వర్గంనుంచి వైదొలగాలని శ్రీ తోహ్రా నేడు పిలుపు యిచ్చారు.

బర్నాలాకు నాలుగు పార్టీల మద్దతు

పంజాబు మంత్రివర్గంలోను, అధికార పార్టీ అకాలీదళ్‌లోనూ ముఖ్యమంత్రి తీసుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో పంజాబులోని నాలుగు ప్రధాన పార్టీలు కాంగ్రెస్ (ఐ), సిపిఐ, సిపిఎం, బిజేపీలు బర్నాలా ప్రభుత్వానికి అసెంబ్లీలోపలా, బయటా పూర్తి సహాయ సహకారాలు అందజేయగలమని ప్రకటించాయి.

ఇదిలావుండగా శ్రీ తోహ్రా నేలువు మేరకు మరో ఇద్దరు మంత్రులు శ్రీ బసంత్‌సింగ్ భాల్వా, మేజర్ సింగ్ ఉబోక్‌లు రేపటికల్లా రాజీనామాలు చేయవచ్చునని భావిస్తున్నారు. అకాలీదళ్ ఉపాధ్యక్ష పదవి నుంచి శ్రీ మూర్థన్ సింగ్ చేసిన సిఖ్ కార్యదర్శి పదవికి శ్రీ మంజిత్ సింగ్ కూడా రాజీనామా చేయడం గమనార్హం

బర్నాలా ప్రభుత్వానికి మద్దతు తెలిపిన నాలుగుపార్టీలను తలుపుతట్టి పంజాబు విధానసభలో 39 మంది సభ్యులున్నారు. విధానసభలోని మొత్తం సభ్యుల సంఖ్య 117. విధానసభలో రెండో స్థానంలో వున్న కాంగ్రెసు సభ్యుల సంఖ్య 32 కాగా బి. జె. పి. కి అతుగుడు. సి. పి. ఐ. కి ఒక సభ్యుడు వున్నాడు. సి. పి. ఎం. కు సభలో ప్రాతినిధ్యంలేదు. అధికార అకాలీదళ్ బలం 72 కాగా ఒక జనతా సభ్యుడు, ఒక స్వతంత్ర పెండెంటు వున్నారు.

అకాలీదళ్ అసమ్మతివాదులు ముఖ్యమంత్రిక వ్యతిరేకంగా 40మంది అకాలీ ఎమ్మెల్యేల సంతకాలు సేకరించినట్లుగలమని బల్లగుద్దుతున్నారు.

దీవాన్ గోడమీది పిల్లివైఖరి

స్వర్ణాలయంలో పోలీసు చర్యను సమర్థించిన ప్రధాన కార్యదర్శి దీవాన్ శ్రీ కృపాల్‌సింగ్ ఆలయ సమాదాయం నుంచి చెప్పకోదగ్గ ఆయుధాలు, మందుగుండు సామగ్రి లభించకపోవడమేకాక ఖలిస్తాన్ అనుకూలవాదులెవరూ పట్టుబడక పోవడంవల్ల ఆదార్య సమర్థనీయం కాదని శ్రీ బర్నాలా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వుండాల్సిందిగా హెచ్చరించారు. భద్రత అధికారులలో పలువురికి ఆటోమేటిక్ ఆయుధాలను సమకూర్చారు. గస్తీతిరిగే సందర్భాహనాలను జాగ్రత్తగా వుండాల్సిందని హెచ్చరించడంతో పాటు 150కి పైగా వాహనాలకు నిర్విరామ గస్తీ బాధ్యత అప్పగించారు. గస్తీదళాలకు పేరెన్నిక గన్న 85 మంది తీవ్రవాదుల బోటోలు అందజేశారు.

రైళ్ళను, బస్సులను, రైలు బస్సు స్టేషన్లను, విమానాశ్రయాలను, అతిథి గృహాలను, హోటళ్ళను పోదా చేస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

ఢిల్లీ పోలీసు యంత్రాంగం అప్రమత్తం

న్యూఢిల్లీ, మే 3:

ఢిల్లీ పోలీసు యంత్రాంగం అంగబలాన్ని, యంత్ర పరికరాలను పూర్తిగా సమాయత్తం చేసుకుని నిఘాతర్కలను కార్యస్థాయికి పెంచింది. పంజాబులోని కాలా పరిణామాల దృష్ట్యా తీవ్రవాదులు తలదాచుకునేందుకు దేశరాజధాని ఢిల్లీకి తరలిరావచ్చునని గూఢచార వర్గాలు చేసిన హెచ్చరికను పురస్కరించుకుని పోలీసు శాఖ ఈచర్య తీసుకుంది.

పొరుగురాష్ట్రాలతో రాజధానికి వున్న సరిహద్దులవద్ద ప్రత్యేక గస్తీ దళాల ఏర్పాటుతోపాటు అంతకు ముందున్న స్థావరాలను పటిష్టం చేశారు. విఐపీల భద్రత జవానను అప్రమత్తంగా వుండాల్సిందిగా హెచ్చరించారు. భద్రత అధికారులలో పలువురికి ఆటోమేటిక్ ఆయుధాలను సమకూర్చారు. గస్తీతిరిగే సందర్భ వాహనాలను జాగ్రత్తగా వుండాల్సిందని హెచ్చరించడంతో పాటు 150కి పైగా వాహనాలకు నిర్విరామ గస్తీ బాధ్యత అప్పగించారు. గస్తీదళాలకు పేరెన్నిక గన్న 85 మంది తీవ్రవాదుల బోటోలు అందజేశారు.

రైళ్ళను, బస్సులను, రైలు బస్సు స్టేషన్లను, విమానాశ్రయాలను, అతిథి గృహాలను, హోటళ్ళను పోదా చేస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

పోలీసుచర్య ఖండన, రాజీనామాలు

చండిగఢ్, మే 3

స్వర్ణాలయ సముదాయంలో పోలీసు చర్యకు నిరసనగా అధికారపక్షమైన అకాలీదళ్ (ఎల్) సీనియర్ ఉపాధ్యక్షుడు శ్రీ సుర్జన్‌సింగ్ లేకేదార్ తమ పదవికి రాజీనామా ఇచ్చారు.

పాటియాలజిల్లాకు చెందిన అకాలీదళ్ ఎమ్మెల్యే దాసత్వంత్‌సింగ్ మోహి శాసన సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు ప్రకటించారు. తమ రాజీనామా లేఖను రాజీనామా ఇచ్చిన ఇద్దరు మంత్రులలో ఒకరైన కెప్టన్ అమరీందర్‌సింగ్‌కు అందజేశానని ఆయన చెప్పారు. తగు సమయంలో తమ రాజీనామాను శాసనసభ సభాపతికివంపవలసిందిగా శ్రీ అమరీందర్ సింగ్‌ను కోరానని ఆయన చెప్పారు.

ఇద్దరు మంత్రుల రాజీనామాను పంజాబ్ గవర్నర్ శ్రీ సిద్ధార్థశంకర్‌రే ఆమోదించారు.

మాజీ ఎమ్మెల్యే సీనియర్ కాంగ్రెసు (ఐ) నాయకుడు శ్రీ జగ్దేవ్‌సింగ్‌తెల్వాల్ కూడా పోలీసు చర్యకు నిరసనగా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ బర్నాలా రాజీనామా యిచ్చాలని శ్రీ జైల్‌సింగ్ డిమాండ్ చేశారు.

పంజాబ్ నిక్కు న్యాయవాదుల మండలి స్వర్ణాలయంలోకి భద్రతాదళాల ప్రవేశాన్ని తీవ్రంగా ఖండించింది.

అకాలీదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇందర్‌జిత్ సింగ్ భాల్వా పోలీసు చర్యను "చాలా దురదృష్ట కరమైనదిగా" అభివర్ణించారు. కిరోమణి యువజన అకాలీదళ్ మాజీ అధ్యక్షుడు శ్రీ హర్దిందర్ సింగ్ ధిల్లాన్, యునైటెడ్ అకాలీదళ్ దండమీ తక్సల్, నిక్కు విద్యార్థి సమాఖ్య నాయకులతో సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు.

అకాలీదళ్ (ఎల్) ప్రధాన కార్యదర్శి శ్రీ మంజిత్ సింగ్ కూడా తమ పదవికి రాజీనామా చేశారు. బర్నాలా నియమించిన సలహాదారు శ్రీ సుర్జిత్ సింగ్ బర్నాలా ప్రధాన కార్యదర్శుల్లో ఈయన ఒకరు. పార్టీ అధ్యక్షులుగా వుండే హక్కు శ్రీ బర్నాలాకు లేదని అయన అకాలీదళ్ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని గమనక అయన రాజీనామా చేయాలని శ్రీ మంజిత్‌సింగ్ డిమాండ్ చేశారు.

పంజాబు, హర్యానా హైకోర్టు రిటైర్డు జడ్జి అజిత్‌సింగ్ లేన్స్ పంజాబు రైతు సంస్కరణల కమిటీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. పంజాబు సమస్యలింతి భద్రతలకు సంబంధించింది కాదని, రాజకీయ సమస్య అని అయన అభిప్రాయపడ్డారు. మూల సమస్యను పరిష్కరించ సంతకాలం కాంతిభద్రతలను పునరుద్ధరించడం సాధ్యపడదన్నారు. అధికారపార్టీ ఎమ్మెల్యే శ్రీ తలవ్‌సింగ్ సరూ పార్టీ కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

మరో మంత్రి రాజీనామా

చండిగఢ్ మే 3:

మరో పంజాబు మంత్రి శ్రీ మోహన్ సింగ్ బోపేపూర్ స్వర్ణదేవాలయ సముదాయంలో పోలీసు చర్యకు నిరసనగా బర్నాలా మంత్రివర్గం నుంచి రాజీనామా చేశారు.

శ్రీ బోపేపూర్ సహాయమంత్రి హోదాలో ఆయన మూడిశం శాఖను స్వతంత్రంగా నిర్వహిస్తున్నారు.

తిహార్ జైలులో హోల్ పరపతి పునరుద్ధరణ

న్యూఢిల్లీ, మే 3:

అంతర్జాతీయ నేరస్థులకు ధనబలం ఎక్కువ. ఆ ధనబలంతోనే తిహార్ జైలు నుంచి పారిపోయిన శోభరాజ్, రేడ్‌హాల్‌లు భారత రహస్యసమాచార శాఖ చాకచక్యంవల్ల తిరిగి తిహార్ జైలుకే రావలసివచ్చింది.

ఈ ఇద్దరు ప్రముఖుల వారసత్వాన్ని తిహార్ జైలు అధికారులు కొందరిని అరెస్టు చేశారు. విచారణ ఏర్పాట్లు పటిష్టం చేశారు. ఈ లోపున వీరుకుయులూ విడివిడిగానైతేనే తిరిగి అదే జైలుకు వచ్చినా వారి పరపతి మాత్రం తగ్గలేదు.

రేవిడ్ హోల్‌ను ఏకాంతంగా నిర్బంధించిన జైలు గదిలోకి మార్విన్ (మాదక పదార్థం) దొంగ రవాణా ప్రారంభమైంది.

అత్రమత్తంగావున్న ఒక పోలీసు ఈ విషయాన్ని కనిపెట్టాడు. ఏప్రిల్ 29న హోల్‌ను తీసుకువెళ్తున్న లోపలనంతోపాటు ఈ మార్విన్ కూడ చేర వేయబడుతుండగా పోలీసు పట్టుకున్నాడు. శోభరాజ్, హోల్ తిహార్‌జైలుకు తిరిగివచ్చిన వారిలో పునః వారిపరపతి పునరుద్ధరించబడిందని దాని వల్ల విదితమౌతున్నది.

మాదకద్రవ్యాల చట్టం క్రింద డిసిపోలీసులు రేమ్ విజిస్టర్‌చేసి దర్యాప్తు ప్రారంభించారు. కొందరు జైలు అధికారులనూ, వార్డర్లను ప్రశ్నించారు కాని ఈ సందర్భంగా ఇంతవరకూ అరెస్టులుసిసి జరగలేదు.

అయిదేళ్ళకు మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్నారనే కారణంపై ఇద్దరు వార్డర్లను క్రిందటివెల సస్పెండు చేశారు.

శోభరాజ్‌కుగాని, హోల్‌కుగాని విడుదల మిచ్చి బంధే ప్రయత్నం ఏమీజరగలేదని శిక్షాస్మృతి 328వ సెక్షన్ (విషం ద్వారాకీడు చేయటం) క్రింద కేసు ఏదీ నమోదు చేయబడలేదని సీనియర్ పోలీసు అధికారులు వెల్లడించారు.

హోల్‌కు మాదకద్రవ్యాల దొంగ రవాణాతో విరివిగా సంబంధాలు వున్నాయి, గత డిసెంబర్‌లో మాదక ద్రవ్యం తరలించివున్నందుకే అతణ్ణి అరెస్టుచేసి ఆ తర్వాత బెయిల్‌పై వదిలారు.

తిహార్‌జైలునుంచి వర్మార్ గోవాలో పట్టుబడి తిరిగి ఢిల్లీకి తీసుకొనిరాబడినహోల్, శోభరాజ్‌లు 14రోజుల పోలీసుకస్టడీ అనంతరం ప్రస్తుతం అడిషనల్ కస్టడీలో వుంటున్నారు.

ప్రణబ్ ప్రభృతులు తప్పుచేయలేదు: రాజీవ్‌గాంధీకి త్రిపాఠీ మరో లేఖ

న్యూఢిల్లీ, మే 3

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు నాయకత్వాన్ని కింతవరకేచేందుకు పూనుకున్నట్లు ఆరోపించబడి సస్పెండ్ చేయబడిన సీనియర్ నాయకులపై తీసుకోబడిన కోరుకు కాంగ్రెసు (ఐ) కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ తమలపతి త్రిపాఠి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి మరోలేఖ వ్రాసినట్లు తెలిసింది.

పార్టీ నాయకత్వం వహించే తీరు దానానికి దిగజారి పోతున్నదని, పంజాబ్ ఎన్నికల దృష్ట్యా కొందరు పెద్ద తప్పుల పోగవ్ నమ్మకాలను చేస్తుందని, వివిధ వ్యక్తులపై శ్రీమతిఇందిరా గాంధీ విధించిన స్థానం చేయరాదని భావిస్తున్నారని శ్రీ త్రిపాఠి శ్రీ రాజీవ్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

శ్రీ త్రిపాఠి తమ రెండవలేఖలో ఆరోపణలు చేయబడిన నాయకులు విధానికి వ్యతిరేకంగా ఏమీ జరగలేదని వారిపై చర్య తీసుకోరాదని కోరారు. ఈ విషయాన్ని శ్రీ త్రిపాఠికి పన్నిహితవర్గాలవారు వెల్లడించారు.

సీనియర్ కాంగ్రెసువాదులు చేసిందల్లా ప్రైవేటుగా తమలో తాము పార్టీ వ్యవహారాలు చర్చించుకోవడం. కార్యనిర్వాహక అధ్యక్షునికి తర్కించబడమేనని దీనిని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలుగా భావించడానికి వీలులేదని శ్రీ త్రిపాఠి తమ రెండవ లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని అయనే మూడురోజుల క్రితం విలేకరులకు చెప్పారు.

ఇది యిలా వుండగా సంజాయిషీ నోటీసు లివ్వబడిన సస్పెండ్ చేయబడిన ముగ్గురు నాయకులు శ్రీయుతులు ఎ. పి. శర్మ, శ్రీమతి మిథా ప్రభాకర్‌మహోత్రా ఈలేఖలో ఎ. ఐ. సి. సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ మూర్వనార్ తమ సంజాయిషీ లేఖలు సమర్పించారు. అందులో తాము పార్టీ వ్యతిరేక కార్యకలాపాలేమీ చేయలేదని తమపై ఆరోపించబడిన నిర్దిష్టమైన ఆరోపణ లేమిలో తెల్పాలే తమ పైఅధులను వివరిస్తూ మని తెలియజేశారు.

తాను తప్పు ఏమీ చేయలేదని, తమపై సస్పెండు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దుచేయాలని శ్రీ ఎ.పి. శర్మ విర్మొగ్గ మాటంగా తెలియ జేశారు.

మాజీ ఆర్థిక మంత్రి, శ్రీమతిఇందిరా గాంధి వర్తితత్వంలో ద్వితీయ స్థానంలో వున్నారని శ్రీ ప్రణబ్ ముఖర్జీ తన్నారు తప్పుత్రుటు బయటపడేరీతిలో వ్యవహరించుకున్నారన్నారు.

ఆయన వెంట శ్రీ మెహ్రోత్రా కూడా వున్నారు.

యు.పి.లో త్రిపాఠికి తగ్గిపోతున్న మద్దతు

పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ త్రిపాఠి స్వరాష్ట్రం యు.పి.లో ఆయన రాజకీయాలు సాగుతున్నట్లులేదు. అసమ్మతి వర్గం వారు బయంచేతనైతేనేమి మరే కారణంచేతనైతేనేమి ప్రస్తుత వివాదానికి దూరంగా వుండేందుకునిర్ణయించుకున్నారు. ఆయనకు మద్దతు నానాటికి తగ్గిపోతున్నది.

ఎలతో రాజకీయ చైతన్యంగల తూర్పు రాజధాని లక్నోలో న్యూఢిల్లీని ఒక్కడుపు కడిపిన కాంగ్రెసు(ఐ)లోని రాజకీయ పరిణామాల గురించి ఎవరూ అంత తీవ్రంగా పట్టించుకోవడంలేదు. ఇతర అంశాలు తప్పనిసరియు అయ్యాయి. ఇది నిజంగా ఆశ్చర్యకరమైన విషయం.

చెప్పుకోదగిన అసమ్మతివర్గీయు లెవరూ యింతవరకు శ్రీ త్రిపాఠి వైఖరిని బలపరుస్తూ బహిరంగంగా ముందుకు రాలేదు.

మహారాష్ట్రలో మంచి నీటికి రూ 50 కోట్ల సహాయం

బారంగాబాద్, మే 3:

మహారాష్ట్రలో మంచినీటి సమస్య నివారణకు కొత్త పిర్గులు కొనేందుకు, పాత పిర్గులు బాగుచేయించేందుకు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రు.50 కోట్ల సహాయాన్ని ప్రకటించారు.

దుర్భిక్ష ప్రాంతాల పర్యటన అఖరున బుధవారం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ గాంధీ దశాబ్దం అఖరుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు మంచినీటిని అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.

దుర్భిక్షాన్ని ఎదుర్కొనేందుకు రెండు అంశాల కార్యక్రమం ఒక దానిని కూడా ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం క్రింద మెట్టపొగాను ప్రోత్సహిస్తాడు నూనెగింజలు, పప్పుధాన్యాల విత్తనాలను సరఫరా చేస్తాడు.

శిలాపాతంలో 100 మంది గల్లంతు

ఇటానగర్, మే 3

అరుణాచల ప్రదేశ్‌లో గత 16వ తేదీన సెమతుఫాను కారణంగా సంభవించిన శిలాపాతంలో మహోన్నత పర్వత శ్రేణిపై నిర్మించబడిన లోయాంగ్-అలిని రిహాదారి విపరీతంగా దెబ్బతినటమేకాక సరిహద్దురోడ్ల కార్యక్రమంలోని 100 మంది ఆచూకీ రెండు వారాలు గడిచినా ఇంతవరకూ తెలియరాలేదు.

ఈ వందమంది రోయింగ్‌కు 12 కిమీ దూరంలోవున్న సరిహద్దు రోడ్ల నిర్మాణ కేంద్రానికి చెందినవారు. శిలాపాతంలో ఈ కేంద్రం నామరూపాలు లేకుండా పోయింది.

ఈశిలాపాతం కారణంగా రోయింగ్‌కో భూమార్గానగల సంబంధాలన్నీ తెగిపోయాయి. రహదార్ల నిర్మాణానికి తెచ్చిన అత్యాధునిక పరికరాలు ధ్వంసమైనాయి. వీటివిలువ రు. కోటి. తెలిసినంతవరకూ నలుగురు మరణించారు.

శిలాపాతం సంభవించిన ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున సహాయ కార్యక్రమాలు చేపట్టింది. బాధితుల కుటుంబాలకు రూ. 2500 చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించింది.

మొదట అనుకున్న ప్రకారం రోయింగ్ అని రహదారి1987-88లో పూర్తి కావలసి వుంది ఇప్పుడు మరో సంవత్సరం ఆలస్యంకాగలదనుకుంటున్నారు.

క్రోనోరి ప్రాంతంలో సంభవించిన శిలాపాతంలో మరో 100 మంది గల్లంతు అయినట్లు అనుమానిస్తున్నారు. ఈ ప్రాంతాలలో పర్యటించి వచ్చిన అరుణాచల మంత్రి ముకుట్‌మిథి అన్నారు. వీటిలో ప్రభుత్వ భవనాలు, పాఠశాల భవనాలు వున్నాయన్నారు.

రోయింగ్ సమీపంలోని సరిహద్దు రోడ్ల నిర్మాణ కేంద్రంతోపాటు బుల్‌డోజర్లు, నాలుగు ట్రక్కులు యితర పరికరాలు కూడకొట్టుకుపోయాయని ఆయన అన్నారు.

ఎన్టీఆర్ మధురైకి వెళ్తారు

(ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి)

హైదరాబాద్, మే 3

మధురైలో జరగబోయే కార్యక్రమంలో పాల్గొనటానికి గాను ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు అదివారం రాత్రి మద్రాసుకు బయలుదేరి వెళ్తారు.

శ్రీ ఎన్టీ ఆర్ ఎల్లుండి ఉదయం మధురైలో "శ్రీలంక తమిళులను రక్షించండి" అనే పదమును ప్రారంభిస్తారు. తిరిగి ఆయన మధురై నుంచి రైలులో మద్రాసుకు చేరుకొని సాయంకాలానికి హైదరాబాద్ చేరుకుంటారు

విమానంలో ప్రేలుడు: 22 మంది మృతి

కొలంబో, మే 3

కొలంబో అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ లంక స్కైస్టార్ జెట్ విమానం కొనపైవున పైలటు బాంబు పేలి 22 మంది ప్రయాణికులు మరణించినట్లు తెలుస్తున్నది. ఈ దుర్ఘటనలో మరో 41 మంది గాయపడినట్లు పోలీసులు తెల్పారు.

విమానం మాల్దీవులకు బయల్దేరనున్న సమయంలో ఈ ప్రేలుడు సంభవించింది.

కొలంబో అంతర్జాతీయ విమానాశ్రయానికి అంతర్జాతీయ విమానాల రాక పోకలను తాత్కాలికంగా ఆపివేశారు.

విమానంలో 128మంది ప్రయాణికులు ఉన్నారు. స్థానిక కాలమానం ప్రకారం 9-10 గంటలకు ప్రేలుడు సంభవించింది.

ప్రేలుడు విమానం కొనభాగంలో జరిగిందని ఒక ప్రత్యక్షసాక్షి రాయిటర్ విలేఖరికి తెల్పారు.

ప్రయాణికుల హాహాకారాలు మిన్నుముట్టాయని విమానాశ్రయం పెట్రోలింగ్ సిబ్బంది ఒక్క ఉదుటున విమానంవైపు పరిగెత్తుతూ పెక్కుడం అగ్నిమాపక యంత్రాలురావడం తాను చూశానని అతడు విమానాశ్రయం నుండి టెలిఫోనులో మాట్లాడుతూ చెప్పారు.

విమానంలో ప్రేలుడు సంభవించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖప్రతినిధి ఒకరు తెల్పారు. అయితే, పాంకేరిక లోపంవల్ల ప్రేలుడు దుర్ఘటనవిందిందో, లేక విధ్వంసక చర్య వలన సంభవించిందో అయన చెప్పలేకపోయారు.

ఎస్ జి పి సి ప్రకటిత సమావేశం రద్దు

అమృతసర్, మే 3

ఈ నెల 10వ తేదీన జరగాల్సిన ఎస్.జి.పి.సి. సమావేశాన్ని రద్దు చేశారు. ఎస్.జి.పి.సి. అధ్యక్షుడు శ్రీ కాబూల్ సింగ్ అరోగ్యం పరిగా లేనందున ఈ సమావేశాన్ని రద్దుచేసినట్లు తెలిపారు. స్వర్ణదేవాలయంలో పోలీసు చర్య అనంతరం అకాలీదళ్ వర్గాలలో ఏర్పడిన భేదాభిప్రాయాల వల్లనే ముందుగా ప్రకటించిన సమావేశాన్ని రద్దు చేసుకున్నారని విశ్వసనీయ వర్గాల కథనం.

చండీగఢ్, మే 3

శనివారం మంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ బోపేపూర్ అధికార అకాలీదళ్ కార్యవర్గం నుంచి కూడా తప్పుతున్నట్లు స్పష్టపరిచారు.

వాతావరణం

గరిష్ఠఉష్ణోగ్రత	39 డిగ్రీలు
కనిష్ఠఉష్ణోగ్రత	26 డిగ్రీలు
శాలిలో తేమ	31 శాతం

తాగితేగానీ నిజాన్ని ధైర్యంగా రాయలేకపోతున్నానోయ్!

కలెక్టర్ విశాఖపట్నం లేఖ నెం. డి10/9461/85
తేది: 17-3-86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ముసాయిదా నోటిఫికేషన్
నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన గ్రామము దోంగాన్, మండల్ జాక్కుల్ గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే హరిజన ఇండ్ల స్థలముల నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923, భూ సేకరణ సవరణ చట్టం (1923 లో 38 వ చట్టం)ద్వారా సవరించిన విధంగా వుండే 1894, భూ సేకరణ చట్టంలోని 4 వ విభాగపు (1) వ ఉప విభాగంలోని నిబంధనలమేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించినవారందరి ఎదుట నిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైంది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు చట్టంలోని 4 వ విభాగపు (2) వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు మండల్ రెవెన్యూ అధికారి జాక్కుల్‌కు ఆయన నిబ్బందికి, పనివారికి యిందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17 వ విభాగపు (4) వ ఉప విభాగం క్రింద ఈ విషయంలో నష్టపరిహారమే తర్వ తీసుకోవాల్సిన అవసరం వున్నదృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూల్

గ్రామము : దోంగాన్ మండల్ : జాక్కుల్ జిల్లా : విశాఖపట్నం

భూమి వివరాలు	సర్వే నెం.	విస్తీర్ణం	పేర్కొనుటకు యోగ్యము అయినది లేక కాదని	పట్టాదారు/భూస్వామి పేరు
ఖుష్కి	121	1.15	అయింది	వాల్యాల్ దేవలా

కలక్టరు (S.W.)
విశాఖపట్నం

Ro. No. 1430/Advt1/C2/86

పురపాలక సంఘ కార్యాలయము

మదనపల్లె

రె: క. నెం. 1716/ఇ1/86 తేది. 24-4-1986.

టెండరు నోటీసు

యీ దిగువ కనబరిచిన పనులు చేయుటకు గాను మునిసిపల్ రిజిస్టరు కంట్రాక్టర్ల నుండి దరావతులతో సహా సీలు వేయబడిన టెండరు 19-5-86 తేదీ సాయంత్రము 4 గంటల వరకు మదనపల్లె మునిసిపల్ కమీషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరింపబడి సదరు టెండర్లు అదే రోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును. టెండరు షెడ్యూలు ఫారములు 16-5-86 తేదీ సాయంత్రము 4 గంటల వరకు నిర్ణయించిన డిపుము మునిసిపల్ ఆఫీసులో చెల్లించి పొంద వచ్చును.

పనుల వివరములు

వ. నెం.	పని యొక్క పేరు	అంచనా అంచనా రూ	చెల్లించ వలసిన దరావత్తు రూ	షెడ్యూలు ఫారం వెల రూ
1)	కత్తూడు బస్టాండు లోని దినసరి కూరగాయల మార్కెట్టుకు తూర్పు ప్రక్కన రూఫింగ్‌షెడ్డు.	12600	630	10
2)	పెంచుపాడురోడ్డు బి.టి. మెయిన్ పనిక్స్	24500	1225	70
3)	పోషియల్ వెల్ఫేర్ హాస్టలు నుండి రెవిన్యూ క్లబ్ ముందరగా కలిపేట్టు కట్టుట.	15000	750	10
4)	బ్రాడ్డు ఎసిసి 3207 రిపేరీలు	12000	600	10

(సం) డి. వి. రెడ్డి,
కమీషనరు,
మదనపల్లె మునిసిపాలిటి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రభుత్వ మెమో. నెం. 364/P.R-2-2/86-2
తేది: 12-3-1986

ఎనర్జీ ఎన్విరాన్‌మెంట్ సైన్స్ & టెక్నాలజీ డిపార్ట్‌మెంట్
ముసాయిదా ప్రకటన

కరీంనగర్ జిల్లా, రామగుండం మండలం, అక్కినపల్లి గ్రామంలో నెలకొనివున్న మీ దిగువ షెడ్యూల్‌లో చూపిన 3-00 ఎకరముల విస్తీర్ణం గాని లేదా అంతకు కొంచెం ఎక్కువ తక్కువగా గాని గల భూమి ప్రజోపయోగము నిమిత్తం అనగా అక్కినపల్లి వద్ద 33/11, కె. వి. సబ్ స్టేషన్ నిర్మించుటకు అవసరమై వున్నదని భూ సేకరణ చట్టంలోని సెక్షన్ 6 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇందుమూలముగా ప్రకటిస్తున్నది. మరియు చట్టంలోని 3, 7 సెక్షన్‌ల క్రింద చట్టం క్రింద కలెక్టర్ విధులను నిర్వర్తించుటకు భూ సేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, పెద్దపల్లి వారిని నియమించినది. భూ సేకరణ చట్టంలోని సెక్షన్ 9 (1) లో తెలియజేసివున్న నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 15 రోజుల గడువు మీరిన మీదట సదరు భూములను స్వాధీనపరచుకోవచ్చునని కూడా ఆంధ్రప్రదేశ్ గవర్నరు చట్టంలోని సెక్షన్ 17 లో గల సబ్-సెక్షన్ 1 క్రింద తెలియజేస్తున్నారు. సదరు భూముల తాలూకు ప్లాను భూ సేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయం, పెద్దపల్లి నందు వుంచబడినది. దీనిని ఆఫీసు వేళలలో ఎప్పుడైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కరీంనగర్ మండలం : రామగుండం గ్రామం : అక్కినపల్లి

భూమి వివరణ మెట్ట లేదా మాగాణి ఇనాం లేదా పోరంబోకు సర్వే నెం. లేదా సైమాష్ నెంబరుతో	యజమాని లేదా ఆక్రమణ దారుని పేరు	తీసుకోబడు సుమారు విస్తీర్ణం చెట్లు వివరాలు
1	2	3
17 మెట్ట పట్టా	పట్టాదారు & అనుభవదారు 3-00	ఇప్పచెట్టు
	కె. తౌమరయ్య 3-00	ఎకరాలు బబ్బర్‌చెట్టు

ప్రభుత్వ కార్యదర్శి

శ్రీ విద్యారణ్య విద్యా పీఠం

(శ్రీ విద్యారణ్య ఓరియంటల్ హైస్కూల్ & ఇంగ్లీషు మీడియం స్కూలు యొక్క యాజమాన్య సంస్థ.

అనంతపురం

పై పాఠశాల నందు టీచరుగా పని చేయుటకు 3 సెకండరీ గ్రేడ్ టీచర్లు మరియు 2 బి ఎస్ సి లేదా బిఎ, బిఇడి, మాథమాటిక్స్ ఉద్యోగాలకు పూర్తిగా అర్హతగల వ్యక్తుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుతో పాటు ఇందుకు సంబంధించిన సర్టిఫికేట్లను కరస్పాండెంటుకు తేది 20-5-86నాడు లేదా అంతకు ముందుగా చేరునట్లు పంప వలెను.

కరస్పాండెంట్
శ్రీ విద్యారణ్య ఓరియంటల్ హైస్కూలు & ఇంగ్లీష్ మీడియం స్కూల్

EDUCATIONAL

అల్లోపతి RMP&MBBS (A) MSC, MAMS, ప్రాక్టికలు ట్రయినింగు 15-5-86 టు15-6-86 జరుగును. వివరాలకుడి.5/-m. o. శ్రీవేంకటేశ్వర మెడికల్ ఇన్‌స్టిట్యూట్-మద్రాసు-82

ఏజెంట్లు కావలెను

1987 క్యాలెండర్లు, మంత్లీ షీటర్లు మరియు టేబుల్ క్యాలెండర్లు, డైరీలు, కీచెయిన్లు, ప్లాస్టిక్ నామపట్టీలు, లేబిల్స్‌కు ఏజెంట్లు కావలెను. 50 శాతం కమీషన్. అధిక బోనస్. వివరాలుఉచితం. Ganesh Picture Product Sivakas

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

G.O.Rt. No. 105 తేది: 12-6-1986

ఎనర్జీ ఎన్విరాన్‌మెంట్. సైన్స్ & టెక్నాలజీ డిపార్టుమెంట్

కరీంనగర్ జిల్లా, రామగుండం మండలం, అక్కినపల్లి గ్రామంలో నెలకొనివున్న ఈ దిగువ షెడ్యూల్‌లో చూపివున్న భూమి ప్రజోపయోగము నిమిత్తం అనగా అక్కినపల్లి వద్ద 33/11, కె. వి. సబ్ స్టేషన్ నిర్మించుటకుగాను అవసరమై వున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావిస్తున్నది. ఈ విషయమై ఇందుకు సంబంధించిన చారందరికి 1923 భూ సేకరణ సవరణ చట్టం XXZVIII చే సవరించబడిన 1894 భూ సేకరణ చట్టం-1 లో సెక్షన్ 4(1) లోని నిబంధనల ప్రకారం ఇందు మూలముగా నోటీసు ఇవ్వడమైనది. మరియు అదే చట్టంలోని సెక్షన్ 4(2) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు కెనెన్యూ డివిజనల్ ఆఫీసర్, వారి సిబ్బంది, పనివారిలకు ఇందుమూలముగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : కరీంనగర్ మండలం : రామగుండం గ్రామం : అక్కినపల్లి

భూమి వివరణ మెట్ట లేదా మాగాణి ఇనాం లేదా పోరంబోకు సర్వే నెం. లేదా సైమాష్ నెంబరుతో	యజమాని లేదా ఆక్రమణ దారుని పేరు	తీసుకోబడు సుమారు విస్తీర్ణం ప్రస్తుతం గల చెట్లు
1	2	3
సర్వే నెం. 17 మెట్ట	పట్టాదారు & అనుభవదారు 3-00	1. ఇప్పచెట్టు 2. బబ్బర్‌చెట్టు
	కె. తౌమరయ్య 3-00	

ప్రభుత్వ కార్యదర్శి.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ

డివిజనల్ మేనేజరు వారి కార్యాలయము, వరంగల్ డివిజన్, హనుమకొండ.

No. 01/147(27/86-DVM.WL తేది. 28-4-1986

టెండరు నోటీసు

15-5-1986 నుండి 31-3-1989 వరకు మూడేండ్ల కాలం పాటు లైసెన్సుపై ఈ దిగువ తెల్పిన స్టాల్సు నడుపుటకై ఈ తరహా వ్యాపారంలో అనుభవం గల వ్యక్తుల నుండి నిర్ణీత పారములో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు నిర్ణీత టెండరు పారములు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంలో రూ. 5 (ఐదు రూపాయలు మాత్రమే) చెల్లించి పొందవచ్చును. టెండరు దరఖాస్తు పారములను ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి ది. 5-5-86 ఉ. 10 గం. నుండి 12-5-1986 మ. 2 గం. వరకు పొందవచ్చును. సదరు టెండర్లు ఈ క్రింది సంతకం దారునిచే ది. 12-5-1986 నాడు లేదా అంతకు ముందుగా సా. 4 గం. వరకు ఈ క్రింది సంతకందారునిచే అందుకొని వారి సమక్షంలో సీలువేసిన పెట్టె నందుంచబడును.

సీలు వేసిన టెండర్లు ది. 13-5-1986 నాడు ఉ. 10.30 గం.కు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. కేవలం ఒక ప్రతినిధిని మాత్రమే టెండర్లు తెరుచు సమయంలో చూచుటకు అనుమతిందబడును. స్థలం, గడి లేదా వసతి కేటాయింపు విషయంలో ఈ క్రింది సంతకం దారుని నిర్ణయమే తుది నిర్ణయంగా వుండును. ఏ కారణములు తెలుపకుండగనే అర్హత పెంచుటకు లేదా రద్దు పరచుటకు టెండరుదార్లతో సంప్రదించే అధికారం డివిజనల్ మేనేజర్‌చే ప్రాతినిధ్యం వహించబడు ఏపీఎస్ఆర్‌టిసిచే రిజర్వు చేసుకోబడింది.

వరుస నెం.	స్టాలుగల ప్రదేశం	స్టాలు పేరు	స్థలం విస్తీర్ణం	నిర్దేశించిన దరావతు సొమ్ము రూ.
1)	క్రొత్త బస్ స్టేషన్ వరంగల్ (రైల్వే స్టేషన్ దగ్గర)	క్యాంటీను	పక్కా భవనం	10,000
2)	-డిటో-	బుక్ స్టాలు	గది	1,000
3)	-డిటో-	ఫ్యాన్సీ స్టాలు	గది	500
4)	-డిటో-	కూల్‌డ్రింక్స్	గది	500
5)	-డిటో-	ఎదవులు & కిమిసంహారక మందులు	గది	500
6)	-డిటో-	రడిమేడ్ దుస్తులు	గది	500
7)	-డిటో-	లాటరీస్టాలు	ఖాళీ స్థలం	500
8)	మహబూబ్‌నగర్ బస్ స్టేషన్	కేఫ్ టెరియా	పక్కా భవనం	5,000
9)	-డిటో-	మిఠాయి దుకాణం	గది	500
10)	-డిటో-	బుక్ స్టాలు	గది	500
11)	-డిటో-	కూల్‌డ్రింక్స్	గది	500
12)	-డిటో-	పాన్ షాపు	ఖాళీస్థలం	500
13)	నర్సంపేట బస్ స్టేషన్	పండ్ల దుకాణం	గది	500
14)	-డిటో-	బుక్ స్టాలు	గది	500
15)	-డిటో-	మిఠాయి దుకాణం	గది	500
16)	-డిటో-	లాటరీ సెంటర్	ఖాళీస్థలం	500
17)	ములుగ్ క్రాస్ రోడ్స్ హన్మకొండ	క్యాంటీను	గది	500

(సం) ఎం. నారాయణ,
డివిజనల్ మేనేజరు
వరంగల్ డివిజన్, హనుమకొండ.

ఏజెంట్లు కావలెను

1987 అన్నిరకముల క్యాలెండర్లకి చెయిన్‌లు, ప్లాస్టిక్ చెయిన్‌లు, ప్లాస్టిక్ నామపట్టీలు, లేబిల్స్‌కు ఏజంట్లు కావలెను. 50 శాతం కమీషన్. అధిక బోనసు. వివరాలు ఉచితం. Matha offset Printers, Sivakasi-626189,

గుత్తకు

2000 చెట్లు వున్న ఒక విమ్మతోట ఒక సంవత్సరం వరకు గుత్తనకు వదలబడును. కావలసిన పార్టీలు యితరవివరములకు P.B. No, 378, మద్రాసు 600002కు వ్రాయండి విమ్మపండులు తోటలో కోయబడుణములోవున్నవి.

సి.ఆర్.పి.ఎఫ్ హైదరాబాదు

రిజిస్ట్రేషన్ నెం. AAX-2361. ఇంజిన్ నెం. EI/75038. చేసిస్ నెం. B/95038/01గల పనికిరాని మోటారు సైకిల్ బుల్లెట్ రాయల్ ఎన్‌ఫీల్డ్ ది. 19-5-86 నాడు ఉ. 10 గంలకు 2వ విన్గ్ బెటాలియన్, సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్సు, దాంద్రాయణ గుట్ట, హైదరాబాదు-500005 (ఆం.ప్ర) ఆవరణలో వేలం చేయబడును. ఆసక్తిగల వ్యక్తులు ధరావతు సొమ్ము క్రింద రు. 250/- జమకట్టి వేలంలో పాల్గొనవచ్చును. విజయము పొందిన పాటదారుడు వేలం పూర్తయిన వెంటనే పూర్తి మొత్తం చెల్లించి 24 గం. లలోగా సి. ఆర్. పి. ఎఫ్ ఆవరణ నుండి వాహనమును తీసుకొని పోవలెను. అతను ఈ వాహనం విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లింపబడివున్న పన్నులు కూడా చెల్లించవలెను. వాహనమును ఏ పని రోజునైనా తనిఖీ చేసుకోవచ్చును.

davp 561 (58)86

గ్రామపంచాయతికార్యాలయం,

కొత్తచెరువు

రె. క. నెం. 108/85
తేది: 28-4-86

టెండరు నోటీసు

కంపెనీ వారిచే నియమించబడిన డీలర్‌ల నుండి ఈ దిగువ కనబరచిన వస్తువులు అనంతపురం జిల్లా కొత్తచెరువు గ్రామపంచాయితీకి సప్లయి చేయుటకు కొత్తచెరువుగ్రామపంచాయితి కార్యనిర్వాహణాధికారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని టెండర్లు 9-6-86 వ తేది సాయంత్రము 4-00 గంటల వరకు కోరడమైనది. టెండర్లు అదే దినము సాయంత్రము 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండర్లు వంపవలసిన వాటి రూ. 1000-00 దరావత్తు చెల్లించవలెను. ఇతర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

1) 3 HP జెట్ పంపు ఎల్.పి.సి. కంపెనీ లేక బాస్ కంపెనీ రెండు స్టేజిల పంపు, జెట్‌తో పాటు 3 ఫేజ్ మోటారు, 2880 R.P.M.

2) 1½' G1 పైపు-150అడుగులు 1½' G 1 పైపు-150 అడుగులు

3) పై మోటారును కంట్రోల్ చేయు DOLస్టార్టరు మరియు మైన్‌స్విచ్‌బోర్డు

(సం) సి. రామన్న,
కార్యనిర్వహణాధికారి

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్

1986-87 సం.నకు సిమెంటు మరియు స్టీలును రవాణా చేయుటకు పి&టి డిపార్టుమెంట్, సి పి డబ్ల్యు డి కి చెందిన ఆమోదిత మరియు అర్హత గల కాంట్రాక్టర్లు, పి డబ్ల్యు డి ఎం ఇ ఎస్ మరియు రైల్వేలకు చెందిన తగిన ఖాళీగల వాడు మరియు రెగ్యులర్ రవాణా ఏజెన్సీలు నుండి సీలువేసిన అయిదు రేటు టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెలీకం సివిల్ డివిజన్, హైదరాబాదు వారిచే తేది. 16-5-86 మ. 3గం.ల వరకు కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 14,10,000 అనుమతించిన సమయం 1986 మే నుండి 1987 ఏప్రిల్ వరకు, దరావత్తు సొమ్ము రు. 20 000

రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ శాఖలకు మరియు ప్రభుత్వ రంగ సంస్థలకు గడచిన 2 సం.లలో ప్రతి సం. 500మె.ట. మొత్తం మీద 1500 మె.ట. పరిమాణం గల సామగ్రిని సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు మాత్రమే టెండరు షెడ్యూలు జారీ చేయబడును. అనుభవపు సర్టిఫికేట్‌ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి కి తక్కువకాని అధికారినుండిపొందవలెను. వరతులు మరియు టెండరు ఫారములకు రూ 104/-(తిరిగి ఇవ్వబడదు)చెల్లించి అదాయంపన్ను సర్టిఫికేటు దాఖలుపర్చి ఈ కార్యాలయం నుండి అన్ని పని రోజులలో 14-5-86 మ. 3 గం. వరకు పొందవచ్చును.

davp 711 (811) 86

మరమనుషుల తయారీలో ముందంజ:
బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం

న్యూఢిల్లీ, మే 3:

స్వయంప్రవర్తక మెషీన్‌ల నిర్మాణార్థం బొంబాయిలోని బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం ఒక మరమనిషిని తయారుచేస్తోంది. దేశంలో దారికే భాగాలలోనే దీనిని నిర్మిస్తున్నారు. రియాక్టర్ భాగాలలోను, కాలుష్య నివారణకు మెషీన్లను నిలుపుదల చేయటానికి ఈ మరమనిషిని వినియోగిస్తారు 1990 నాటికి ఇది సిద్ధమవుతుంది బార్క్ వివేక్ పేర్కొంది.

ఇది కాకుండా ట్రాంబే సెంట్రల్ వర్క్‌షాపులో ఒక సంవత్సర మరమనిషిని తయారు చేస్తున్నారు దీనిశక్తి 50 కెజీలు దీనికి అతు ఇరువులు ఉంటాయి.

మరో 5 ఇరువుల మరమనిషిని కూడా తయారు చేస్తున్నారు.

కీర్ కావల్ జావల్ కూడా ఈ కేంద్రం తయారు చేస్తోంది:

బొంబే కేంద్రంలో 100 మె. వా. పరిశోధన రియాక్టరును తయారు చేశారు. దానిపేరు ధ్రువ. మద్రాసులో అణుశక్తి విద్యుత్ రెండో కేంద్రాన్ని స్థాపించారు. విద్యుత్శక్తి తక్కువగా, నిలకడగా ఉండే అది నమోదుచేయడం ప్రారంభించింది కల్పాకంలో ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ ద్వారా విద్యుత్ వల్లలు ప్రారంభించారు. జైతాపూర్‌లో రేడియో ధార్మికశక్తి వ్యాపించకుండా ఉండటానికి ఒక పెద్ద సంస్థను నెలకొల్పారు. తిరువిశాఖపట్నంలో రి మె. వా. శక్తిగల కేంద్రాన్ని స్థాపించి విద్యుత్శక్తి తక్కువగా, నిలకడగా ఉండే అది నమోదుచేయడం ప్రారంభించి కల్పాట్లు పడుతూ.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్

సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

టెండరు నోటీసు నెం. CED/CNE/3/86-87 తేది: 14-4-86

ఈ క్రింది పనులు చేయుటకై పి.పి.డబ్ల్యు.డి., ఎం.ఇ.ఎస్, రైల్వేలు & రాష్ట్ర పిడబ్ల్యుడి లకు చెందిన పరిధైన తరగతి కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పనిపేరు: మూళ్ళూరుపేట వద్ద ఆదనపు హౌసింగ్ కాలనీకి 75 ఎంఎం గ్రావెల్ లేయర్, డబ్ల్యు బి ఎం మరియు ప్రిమియర్ కార్పెట్టు ఏర్పాటుచేయుట.

పరిధైన తరగతి కాంట్రాక్టరుగా నమోదైనట్లు విదర్శనం దాఖలు పర్చిన, 109+4.5% ఎస్.టి. చెల్లించి కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, శ్రీహరికోట-524124 వారి నుండి 5-5-86నుండి15-5-86వరకు అన్నిపనివేళలయందును ఉ. 10 గంటలనుండి సా. 4 గం, మధ్య నిబంధనలు మరియు టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును. పోస్టుద్వారా టెండరు డాక్యుమెంట్లు జారీ చేయగోరి పంపే అభ్యర్థనతోపాటు అకౌంట్సు ఆఫీసరు-II సి. ఇ. డి. శ్రీహరికోట వారి పేర్న మనియార్డరు గాని లేదా డిమాండు డ్రాఫ్టును గాని పంపవలెను. తపాలా రవాణాలో టెండరు డాక్యుమెంట్లు అందకపోయిన/ఆలస్యంగా అందినను యీ డిపార్టుమెంటు బాధ్యత వహించదు. కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోటవారిచే 16-5-86నాడు మ. 3 గంటల వరకు టెండర్లు అందుకోబడి అదేరోజు మ. 3 గంటల తర్వాత హాజరయిన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధులసమక్షంలో తెరువబడును. దరావతుసొమ్ము రు 2775 లను టెండరు డాక్యుమెంట్లలో చూపిన రూపంలో టెండర్లతో పంపవలెను. లేని పక్షంలో టెండర్లు తిరస్కరించబడును. davp 643(21)86

కలెక్టర్ విశాఖపట్నం లేఖ నెం. 10/9461/85
తేది: 17-3-86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ముసాయిదా డిక్లరేషన్
5 - ఏ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన సుమారు 1.15 ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే హరిజన ఇండ్ల స్థలముల నిమిత్తం అవసరమై వుందని, భూ సేకరణ చట్టంలోని 3, 7 విభాగాల క్రింద కలక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు మండల్ రెవెన్యూ అధికారి జాక్కుల్ నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును పనికి చేయవలసిందిగా ఆదేశించడమయిందని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6 వ విభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17 వ విభాగపు (1)/(2)వ ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, ఆ చట్టంలోని 9 వ విభాగపు (1) వ ఉప విభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు మాసినసమీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందనికూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును మండల రెవిన్యూ అధికారి జాక్కుల్ కార్యాలయంలో ఉంచడమయింది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలో నైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

గ్రామము : దోంగాన్ మండల్ : జాక్కుల్ జిల్లా : విశాఖపట్నం

భూమి వివరాలు	సర్వే నెం.	విస్తీర్ణం	పేర్కొనుటకు యోగ్యము అయినదీ లేక కాదిది	పట్టాదారు/భూస్వామి పేరు
ఖుష్కి	121	1.15	అయినది	వాల్యాల్. దేవలా

కలక్టరు (S.W.)
విశాఖపట్నం

Ro. No. 1430/Advt/C2/86

కలెక్టరుగారి ప్రొసీడింగ్స్, రంగారెడ్డి జిల్లా

MEMO No. E2/11055/85 తేది, 23-12-85

భూ సేకరణ

ఈ దిగువ షెడ్యూలులో నిర్దేశించిన రంగారెడ్డి జిల్లా బాలానగర్ మండలం బేగంపేట గ్రామంలోని భూమి ప్రజాహిత కార్యాలకు అనగా నర్సరీ సర్కిల్ రోడ్, బేగంపేట రోడ్డును వెడల్పు చేయుటకు అవసరమై వున్నదని జిల్లా కలెక్టర్ భావించినందువల్ల 1923 యొక్క XXXVIII భూసేకరణ సవరణ చట్టంద్వారా సవరింపబడిన 1894 భూసేకరణ చట్టం (1) యొక్క 4 (1) సెక్షన్‌లోని నిబంధనల మేరకు యీ విషయంలో యిందుకు సంబంధించిన వ్యక్తులందరికి ఎదుట నిమిత్తం యిందు మూలంగా నోటీసులు జారీచేయడమైనది. సదరు చట్టంలోని 4 వ విభాగపు (2) సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు భూములను స్వాధీనపర్చుకోవడానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ (మిస్సిల్ కార్పొరేషన్ అఫ్ హైదరాబాద్) గారిని, ఆయన సిబ్బంది మరియు పనివారలను సదరు ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఇందుమూలంగా అధికారమిచ్చి వున్నారు. ఆ చట్టంలోని 17 సెక్షన్ 4 సబ్ సెక్షన్ క్రింద యీ కేసు యొక్క అత్యవసరతను దృష్టిలో వుంచుకొని సదరు ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ చట్ట లోని 5 (ఎ) విభాగం యొక్క నిబంధనలు యీ కేసు విషయంలో గుర్తించబడవని ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా	గ్రామం	రెవెన్యూ మండలం	భూమి వివరణ మెట్ట లేదా మాగాణి, ఇనాం పోరంబోకు, సర్వే నెం. లేదా సయిమాస్ నెంబరు	ఆసలు యజమాని లేదా అనుభవదారు పేరు	తీసుకొనవున్న సుమారు విస్తీర్ణం ఐనడు లేదా సాగుభూమి
1	2	3	4	5	6
రంగారెడ్డి	బేగంపేట	బాలానగర్	బేగంపేట లోని టి.ఎస్. నెం. 41/1/2 మరియు 41/2/3, వార్డు నెం. 96, బ్లాక్ నెం. 2 (హెచ్. నెం. 1-11-252) నందు గల ఖాళీ స్థలం: 1) హబీబ్ అల్లావుద్దీన్ (2) మహ్మద్ అల్లా వుద్దీన్ మరియు (3) మెహబుస్నిసా బేగం భర్త ఖాజా మొయినుద్దీన్ (4) మదన్‌లాల్ మరియు ఇతరులు. (అనుభవదార్లు) టి. ఎస్. నెం. 41/1/27-విస్తీర్ణం 2412 చ.అడుగులు 41/2/3- 432 2844 లేదా 3.16 చ. గజాలు		

(సం) కలెక్టర్
రంగారెడ్డి జిల్లా.

అవధానంలో 'కరువు'

గుత్తి, మే 3

"జామము లెన్ని వచ్చిన రసజ్ఞత మాత్రము చావలేదు" అన్న కవివాక్కుకు నిదర్శనంగా అనంతపురం వాసవీ కళ్యాణ మండపంలో శ్రీ మాడుగుల నాగఫణిశర్మ సంస్కృతాంధ్ర దశగుణిత అష్టావధానానికి వర్జులు ఇబ్బడిముబ్బడిగా హాజరయ్యారు.

ద్రౌపది పూర్వజన్మలో తపస్సు చేసి పతి, పతి, పతి, అని అయిదుసార్లు కోరిందట. అలాగే కడువుతో, అనావృష్టితో అల్లాడి పోతున్న రాయలసీమ వాసులు అవధానికి "వర్షం" అనే పదం వాడగు పాదాల మొదట నిబంధించి చెప్పమన్నారు.

మెదడుకు పదును పెట్టే అవధానంలో యీ సమకాలీన సమస్య చొరబడింది. అవధానులు పూర్తిచేశారు. "వర్షము లేదొకింతయు పైదులు నీళులుగారి పోయెనే, వర్షమురాయె నీ పగిది వాడుట వీడుట మాకు ప్రాణమే" వర్షము సార్వదేశికము వైభవపూర్ణముగా చెలంగి వర్షము సజ్జనావళికి వంద్యులకున్ ఘటియించుగావుతన్ అంటూ రస వర్షంలో ఓలలాడించారు శ్రీ మాడుగుల నాగఫణిశర్మ.

(కం)



రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ యిటీవల ఫీల్డ్ మార్షల్ కె. ఎం. కరియప్పకు 'బాటన్' బహూకరించిన పటిచిత్రం.

సింగరేణి కార్మికుల సమ్మె సన్నాహం

హైదరాబాదు, మే 3

ఈనెలాఖరులోగా తమ సమస్యలు పరిష్కరించకపోతే సింగరేణి కాలరీలకు చెందిన 86వేల గని కార్మికులు వచ్చే జూన్ ఐదోతేదీ నుండి నిరవధిక సమ్మె ప్రారంభిస్తారు. కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. నరసింహారెడ్డి నాయకత్వంలో ప్రతినిధి బృందం శుక్రవారం ముఖ్యమంత్రికి 80 అంశాలతో కూడిన డిమాండు పత్రాన్ని అందజేసింది. కార్మికుల న్యాయసమ్మతమైన కోర్కెలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి కార్మిక మంత్రిని, సింగరేణిగనుల చైర్మన్‌ను ఆదేశించారని కార్మిక సంఘం నాయకులు ప్రకటించారు.

భారత్‌కు 10 కోట్ల డాలర్ల ఎ.డి.బి. రుణం

మనీలా, మే 3

ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి) భారతదేశానికి 10 కోట్లడాలర్ల రుణ సహాయం చేయనున్నది. ఈ మేరకు బుధవారం ఒప్పందంపై ఎడిబి అధ్యక్షులు శ్రీ మసాకొ ఒయ్యమా, భారత పారిశ్రామిక రుణ పెట్టుబడుల సంస్థ (ఐసిఐసిఐ) అధ్యక్షులు శ్రీ ఎం. వాఘుల్ సంతకాలు చేశారు.

ఈ బ్యాంకు నుంచి గత ఐదేళ్ళ కాలంగా భారత్ ఎటువంటి రుణసహాయం పొందలేదు. భారత్‌కు ఈరుణమంజూరి నట్లు కెనడా, నెదర్‌లాండ్స్ వార్షం ప్రకటించాయి. పాకిస్తాన్ మద్దతు ప్రకటించిన కిరాయి సాంప్రదాయక కళాదార్ల ప్రయోజనాలకు భంగకరం కాకూడదని వ్యాఖ్యానించింది.

అక్రమ ఆర్జన ఆగిపోవడంతో ఆవేశపడుతున్న శ్రీమతి జ్ఞానాంబ

హైదరాబాదు, మే 3:

వంజీపరెడ్డి నగర్‌లోని మహిళా విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంటు శ్రీమతి జి. వి. యల్. జ్ఞానాంబ తమ పాఠశాలలో పనిచేయు 12 మంది ఉపాధ్యాయుల నుండి అక్రమంగా చేయ వసూళ్ళ అర్జన ఆగిపోవడముతో బాధను తరిందలేక ప్రెస్ కాన్ఫరెన్సులు పెట్టి నాపైన మోసిన అవినీతిమోపులు గతనెల 21 ఆంధ్రపత్రికలో వచ్చిన వార్తకతో వచ్చిన ప్రకటన చూచి నవ్వు వచ్చిందని ఇది ఆమె ఆవేశానికి కారించరాని బాధకు నిదర్శనమని మాజీ జ్ఞానసమండలివిద్యార్థుల శ్రీ మాడ్పు బాలకృష్ణమ్మ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

తనకు నెలవారీ ఉపాధ్యాయుల నుండి వచ్చే అక్రమ అర్జనను అపింది వేసినందుకు టీచర్లపై కక్షతో ఆమె ముగ్గురి ఉపాధ్యాయినులను తొలగించిందని అయితే ఆ తొలగించిన ఉపాధ్యాయులు ప్రభుత్వముచే సర్వీసులో చేర్చుకోవాలని చేర్చుకొన్నంత వరకూ జిల్లా విద్యాశాఖాధికారిచే వారి జీతాలను చెల్లించాలని వుత్తర్వులు యిప్పించడము జరిగిందని శ్రీ బాలకృష్ణమ్మ వివరించారు.

అయితే ఆ ఉత్తర్వులు అమలు జరుపుటకు చేయు కృషిలో జిల్లా విద్యాశాఖాధికారిచే ఆ ముగ్గురు ఉపాధ్యాయినులు గత ఏడాదిన్నర నుండి జీతాలు పొందడము వారిని సర్వీసులో కూడా చేర్చుకోవాలని అధికార్లు పట్టిడి చేయడముతో ఆమెకు యీ తర్యా వేదింపు తర్యాగాను తద్వారా అక్రమ డబ్బు అర్జనకే యీ కృషి శ్రీ బాలకృష్ణమ్మ సాగిస్తున్నాడని అభాండాలు వేయడంలకు పత్రికా ప్రతినిధుల కాన్ఫరెన్సులో పత్రికలకు ఎక్కించాడని అలాంటి అభాండాలకు జడిసి ఉపాధ్యాయులు ఉద్యోగ భద్రతకు సాగించే కృషికి స్వస్తి చెప్పేసిలేదని శ్రీ బాలకృష్ణమ్మ విజ్ఞప్తి అన్నారు.

ఆమె తర్యలన్ని ప్రభుత్వము పరిశీలించిన మీదటనే ఆమె అప్పీలును కూడా త్రోసివుచ్చి ప్రభుత్వముపై తర్యలు తీసుకున్నదని అయన వివరించారు. తొలగించిన ముగ్గురు టీచర్లతో బాటు మరో యిద్దరు టీచర్లను కూడా యీ సంవత్సరము ఇంటికి పంపేందని. అమెకు యదా ప్రకారముగా చెల్లింపులకు ఉపాధ్యాయులు అంగీకరించనంతవరకూ యిలా అందర్ని సర్వీసు నుండి తొలగిస్తానని బెదిరిస్తూనే వుందని క్లాసు రూములో కుటుంబ సభ్యులంతా చొరబడి మానసికంగా గూడా మహిళా టీచర్లను శాంతి లేకుండా హానేడ్‌మెంటు నిత్యమూ వేధిస్తున్నదని శ్రీ బాలకృష్ణమ్మ వివరించారు. బెదరింపు తర్యలలో భాగంగానే విద్యార్థులను టి. సి. లు యిచ్చి పంపించివేసి ప్లెంతు లేదని టీచర్లను రిలేవు చేయడము తుదకు పాఠశాల అభివృద్ధి కృషిలోనిదని వత్రిక శత్రుడము విడూరంగా వుందని అయన అన్నారు.

ఏనెలా సర్వీసులోనున్న టీచర్లకూ జీతాలుండవని వారు అమరణ నిరాహార దీక్ష రిలే నిరాహార దీక్షకు నోటీసు లిచ్చి దీక్షకు కూర్చుంటే అపుడు అధికార్ల పట్టిడికి ఒకసారి 3 నెలలు 4 నెలలు బిల్లు పంపితే అవి వుచ్చుకోనేటప్పటికి 6 నెలలు పడుతుందని అయన వివరించారు.

1979 నుండి నేటివరకూ సర్వీసులో చేరిన టీచర్లకు నేటివరకూ వారి యింక్రిమెంట్లు పెరిగిన డి. ఏ. లు రీగ్రూపింగు స్కేల్సు ఆరియర్స్ తదితర ఆర్థిక పరమైనవి నేటివరకూ టీచర్లు అందుకోలేదని శ్రీ బాలకృష్ణమ్మ వివరించారు. ఎయిడుబేని పోస్టులో ఒక టీచరును వేసుకొని ఆమెను ప్రధానోపాధ్యాయినిగా నియమించి సత్యం ఆమెచే వేధింపు తర్యలు జరపడమే పాఠశాల అభివృద్ధిగా అమ్మ అనుకుంటోందని అయన అన్నారు. అందుకే ప్రధానోపాధ్యాయినిని మార్చడ మంటే ఆమెకు ఆవేశం ఎక్కువ అగుచున్నదని అయన అన్నారు.

38 ఏండ్లుగా ఏ. పి. టి. ఎస్. వ్రతి విధిగా ఉపాధ్యాయ రంగానికి చేస్తున్న సర్వీసులో యీలాంటి హానేడ్‌మెంటును ఎక్కడా చూడలేదని అయన అన్నారు.

గనుక, ప్రభుత్వము వెంటనే మహిళా విద్యా నికేతన్ పాఠశాలను స్వాధీన పర్చుకొనేదానికి ముఖ్యమంత్రిగారు విద్యా మంత్రిగారు రంగంలోకి దిగి వెంటనే జోక్యం చేసుకొని 12 మంది మహిళా ఉపాధ్యాయ సోదరీలను ఆదుకోవాలని శ్రీ బాలకృష్ణమ్మ విజ్ఞప్తి చేశారు.

పోస్టాఫీసు స్థాయి తగ్గింపుపై ప్రజల ఆందోళన

వాడిపత్రి, మే 3

వాడిపత్రి ప్రధాన తపాలా కార్యాలయాన్ని సబ్ పోస్టాఫీసులో మారుస్తున్నారని ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

హెడ్‌పోస్టాఫీసుకు 20 సబ్‌పోస్టాఫీసులు వుండాలని కాని దీనికి 9 మాత్రమే వున్నందున మార్పు తప్పదని ఒక అధికారి అన్నారు.

కేంద్రం పొదుపుపేరుతో ప్రజలకు ఉన్న సౌకర్యాలను హరిస్తోందని ప్రజలు అంటున్నారు. వాడిపత్రిలో 70వేల జనాభాకు 7 సబ్ పోస్టాఫీసులు అవసరంకాగా కేవలం 5 మాత్రమే వున్నాయి. ప్రతి 10వేల మందికి ఒక సబ్‌పోస్టాఫీసు వుండాలి.

పైలర్స్‌కాలనీ వీవర్స్‌కాలనీ పట్టణానికి దూరంగా వున్నాయి. వంజీపనగరంలోని తపాలా కార్యాలయాన్ని ఎత్తివేశారు. దానితితగ్గిప్రారంభించాలనికోరుతున్నారు.

దేవాలయ ప్రారంభం

శ్రీరామనవమినాడు గన్నేవారిపల్లి కాలనీలో కోదండరామస్వామి ఆలయాన్ని వాడిపత్రి ఎం. ఎల్. ఎ. శ్రీ దివాకరరెడ్డి ప్రారంభించారు. దేవాలయ నిర్మాణానికి భక్తులు విరాళాలు ఇవ్వాలని అయన విజ్ఞప్తి చేశారు.

(కం)

సహకార రుణాల వసూలుకు అస్తుల వేలం ఆపాలని విజ్ఞప్తి

హైదరాబాద్, మే 3

సహకార రుణాల బకాయిలు రాబట్టుకోడానికి అధికారులు స్థిరచరాస్తులను వేలం వేయడాన్ని ఆపివేయాలి ప్రభుత్వ ఉత్తరువులు అమలు జరిగేట్లు చూసేందుకు తక్షణం తోక్యం చేసుకోవాలని శాసన సభలో సి.పి.ఐ. నాయకుడు శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు సహకారశాఖమంత్రి శ్రీవై. రామకృష్ణుడుకు విజ్ఞప్తి చేశారు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట, కరీంనగర్ జిల్లా ఎంకతుర్తి సహకార సంఘాలు రుణాలు రాబట్టుకోడానికి వేలం వేయదలిచిన వస్తువుల జాబితా వివరాలు గురించి (మంత్రి)కి రాసిన ఒక లేఖలో అయన తెలిపారు.

ఎంకతుర్తి సంఘం విషయం ఒక ఉదాహరణ మాత్రమేనని జిల్లాలోని ఇతర బోర్డులో ఇదే జరుగుతున్నదని అయన తెలిపారు.

సంఘానికి బాకీపడిన వారి సంఖ్య 24 ఉందని వీరిలో చాలా మంది చిన్నకారు, సన్నకారు రైతులే ఉన్నారని తెలిపారు: శాసన సభలో సమర్పించిన వ్రకటన ప్రభుత్వ ఉత్తర్వు వ్రకారం అధికారులు వారి స్థిర చరాస్తుల జోలికి వెళ్ళడానికి ఆస్కారం లేదని అయన పేర్కొన్నారు.

మెట్‌పల్లి బస్ స్టేషన్ శంకుస్థాపన

కరీంనగర్, మే 3

కరీంనగర్‌జిల్లా మెట్‌పల్లిలో రు 7.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న బస్ స్టేషన్‌కు రవాణామంత్రి శ్రీ జానారెడ్డి శంఖుస్థాపన చేశారు.

ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అయన తెలిపారు. బస్ స్టేషన్‌వని అలస్యమైనప్పటికీ త్వరితగతిని పూర్తిచేయటానికి తగిన చర్యలు తీసుకుంటామని అయన హామీ ఇచ్చారు.

రాజకీయ ప్రాంతంలో కరీంనగర్‌జిల్లాలోనే ఎక్కువ బస్సులు వున్నాయనికొంత కాలం నష్టపోయిన రూట్లు కూడా తిరిగి ప్రారంభమయ్యాయని మంత్రి చెప్పారు, గత మూడునాలుగేళ్లుగా కేటాయించనంతటి నిధులు రోడ్లకోసం కేటాయించినట్లు శ్రీ జానారెడ్డి తెలిపారు.

పథకం అధ్యక్షతవహించిన న్యాయశాఖ మంత్రి శ్రీ రాజేశంగౌడ్ మెట్‌పల్లి ప్రాంతానికి రైలుమార్గం లేనందున వ్యవసాయక ఉత్పత్తుల రవాణా నిమిత్తంరోడ్డు రవాణా సౌకర్యాలు మెరుగుపరచటానికి తగిన నిధులు కేటాయించాలని కోరారు.

హైదరాబాద్, గోదావరిఖని రోడ్డు వెడల్పుచేయటానికి రు 90లక్షలు కోడుగల్ వేములవాడరోడ్డు మెరుగుదలకు రు 50 లక్షలు జగిత్యాల, పెద్దపల్లి రహదారిపై బిల్వకోడూరు వద్ద వంతెన నిర్మాణానికి 36లక్షలు అందనున్నట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతీయరం కార్యక్రమంలో జిల్లా ముఖ్యంగా మెట్‌పల్లి ప్రధానస్థానంలో వుందని ఎం.ఎల్.ఎ. శ్రీ విద్యాసాగరరావు తెలిపారు, ఇంకా ఎక్కువ బస్సులు వేయాలని అయన కోరారు.

రోడ్డు వంతెనకు శంకుస్థాపన

కరీంనగర్‌జిల్లా జగిత్యాల పెద్దపల్లి రోడ్డుపై బిల్వకోడూరు రోడ్డు వంతెనకు రవాణామంత్రి శ్రీ కె. జానారెడ్డి గతనెల 24వతేదీన శంకుస్థాపన చేశారు. భూస్వాముల చేతుల్లో నలిగిపోయి కొంతమంది విద్రోహకార్యలకు పాల్పడుతున్నారని అటువంటి పరిస్థితులను అదుపుచేయుటకు ప్రభుత్వం అనేకమైన కార్యలను తీసుకుంటోందని ప్రశాంత పరిస్థితులు నెలకొల్పటంలో ప్రభుత్వం చేస్తున్న కాకీయ సహకార అభివృద్ధి కార్యక్రమములలో ప్రజలు కూడా సహకరించినవుడే వాటి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రజల ఆర్థిక, సాంఘిక ప్రమాణాలను మెరుగుపరచటానికి అనేక పథకాల పథకాలను చేపడుతోందని వాటికి ప్రజలు ప్రోత్సాహమిచ్చి పథకాలను సద్వినియోగ పరచుకోవాలని చెప్పారు. ప్రభుత్వంద్వారా అర్థిక సహాయంతో శ్రీ రాంసాగర్ ఆయకట్టు ప్రాంతపు రోడ్ల మరమ్మత్తులకు క్రొత్తరోడ్లకు వచ్చే ఆర్థసంవత్సరాలలో రు 40కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు.

పథకం అధ్యక్షత వహించిన న్యాయశాఖ మంత్రి శ్రీ జి. రాజేశంగౌడ్ మాట్లాడుతూ జగిత్యాల, పెద్దపల్లి మధ్య రైలుమార్గం లేనందున రు. 36.50 లక్షల ఖర్చుతో నిర్మించనున్న యీ వంతెనవల్ల ప్రయోజనం ఎక్కువగా వుండగలదని చెప్పారు.

తదుపరి శ్రీ గౌడ్ మల్యాల సమితిలోని గోవిందుపల్లి రామరాజానగర్ పెద్యాలు కులాల వారికి రు. 6000లు స్కీముతో నిర్మించిన 21 గృహముల సముదాయమునకు ప్రారంభోత్సవంచేయగా శ్రీ కె. జానారెడ్డి వీధిదీపాలకు ప్రారంభంచేశారు.

ఇదే కాలనీలో 1985-86 సంవత్సరమునకు మరొక 36మందు మంజూరైనదని వివిధస్థాయిలలో వుందని సంబంధిత అధికార్లు తెలిపారు.

పై కార్యక్రమములకు ఎం.ఎల్.ఎలు శ్రీ రాంకిషన్‌రావు శ్రీ సికారి విశ్వనాథం జి.వి.అధ్యక్షులు శ్రీ కె.సాయిరెడ్డి ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీ ఎస్.అర్.రాంచందర్ తదితర అధికార అనదికార్లు మంత్రులు వెంట వున్నారు.

గృహ సముదాయ ప్రారంభం

కరీంనగర్‌జిల్లా కోత్తపల్లిలో వెనుకబడిన తరగతుల గృహసముదాయానికి రవాణా మంత్రి గతనెల 24వతేదీన ప్రారంభోత్సవం చేస్తూ బలహీనవర్గాల వారికి ప్రభుత్వం కానుక అని చెప్పారు.

గతంలో గుడిసెలు మాత్రమే యివ్వడం జరుగగా ప్రస్తుత ప్రభుత్వం ఆ స్కీమును శాశ్వత గృహనిర్మాణ పథకంగా మార్చి బలహీనవర్గాల వారికి ప్రతి సంవత్సరం లక్షకుపైగా ఇండ్ల నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈనిశ్శర్యమును బలహీనవర్గాలవారు సద్వినియోగ పరచుకోవాలన్నారు. క్రమపడి ఇండ్లను వక్కొంగా చేసుకోవాలని చెబుతూ వారు చెల్లించవలసిన సొమ్మును త్వరగా చెల్లించాలని కోరిందారు. మిగిలిన 40ఇండ్ల విషయం కూడ త్వరిత గతిని పూర్తియ్యేలాగున ప్రయత్నం చేసుకోవాలన్నారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీ జి.రాజేశంగౌడ్ వెనుకబడిన తరగతులవారి అభ్యున్నతి కొరకు రు. 9000 స్కీము లో 1983-84 సంవత్సరంలో మంజూరైన 40ఇండ్లను కట్టించామని తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన ఎం ఎల్.ఎ శ్రీ సికారివిశ్వనాథం వారి నియోజకవర్గపు సమస్యలుగూర్చి చెప్పారు, ధర్మపురి టీర్‌పూర్ రోడ్డుకు రు.37లక్షలు మంజూరయినట్లు చెప్పడించారు, ఆ రోడ్డు నిర్మాణం వల్ల 40కిలోమీటర్ల దూరం తగ్గుతుందని కూడా తెలిపారు.

సభకు ఎం.ఎల్.ఎ. శ్రీ సికారి విశ్వనాథం వారి నియోజకవర్గపు సమస్యలు చెప్పారు, ధర్మపురి టీర్‌పూర్ రోడ్డుకు రు.37లక్షలు మంజూరయినట్లు చెప్పడించారు, ఆ రోడ్డు నిర్మాణం వల్ల 40కిలోమీటర్ల దూరం తగ్గుతుందని కూడా తెలిపారు.

సభకు ఎం.ఎల్.ఎ. శ్రీ సికారి, విద్యాసాగర్‌రావు జి.వి.అధ్యక్షులు శ్రీ కె. సాయిరెడ్డి తదితరులు హాజరైనారు. శ్రీ రహీంపాషా వందన సమర్పణ చేశారు.

ఉచితన్యాయ సహాయం

కరీంనగర్‌జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్‌జడ్జి శ్రీ టి.చందర్‌శేఖరరెడ్డి అధ్యక్షతన గతనెల 24వతేదీన జరిగిన ఉచిత న్యాయసహాయ సలహాసంఘ సమావేశములో ముదుమూరుకు చెందిన శ్రీమతి గజవెల్లి ఉమకు రూ 300 మరియు గట్టుభూత్కూరుకు చెందిన శ్రీమతి రామూ వద్ద, హుస్నాబాద్‌కు చెందిన శ్రీమతి వలిశేటి నర్సమ్మ, ఎలిగేడుకుచెందిన అయిల నోదకు రూ.లు 250 చొప్పున ఉచితన్యాయ సహాయముగా అందించారు. తిరిగి సమావేశము జూన్ 5వతేదీన జరుపనని జడ్జి తెలిపారు.

1985-86 సంవత్సరములో 131 మందికి 35,405 రూ॥ లు ఉచిత న్యాయ సహాయ సలహా సంగం ద్వారా ఇప్పటివరకు ఎవరైనా ఉచిత న్యాయసహాయం కోరుదారుడు చైర్మన్, ఉచిత న్యాయ సహాయ సలహా సంగం, కరీంనగర్‌కు దరఖాస్తులు పంపవలెనని న్యాయమూర్తి కోరారు.

(కం)

ఎక్కడ వేసిన గొంగడి అక్కడే

జోగిపేట, మే 3

మెదక్‌జిల్లా అందోలుజోగిపేట మేజర్ గ్రామ పంచాయతీ "గ్రామసభ" సర్పంచ్ శ్రీ డి. గాలయ్య అధ్యక్షతన జరిగింది. కో-ఆప్షన్ సభ్యులు శ్రీ పి. శివశంకర్, సభ్యులు, గ్రామ ప్రముఖులు వ్రజలు హాజరైనారు.

నేతాజీ యువజన సేవాదళం అధ్యక్షులు శ్రీ బామికాడి భూమయ్య మాట్లాడుతూ జోగిపేటలో మూత్రశాలలు నిర్మించాలని కోరగా. కార్యనిర్వాహణాధికారి శ్రీ సయ్యద్ అహ్మద్‌అలీ సమాధానమిస్తూ "మూత్రశాలలకు రు. 50 వేలు కేటాయించాం. స్థలం చూపించండి-నిర్మిస్తాం" అని అన్నప్పుడు సభకు విచ్చేసిన ప్రజలు గొల్లున నవ్వారు. "అధికారం మీ చేతిలో పెట్టుకొని స్థలం మమ్మలను చూపించమనడంలో అర్థం లేదని" శ్రీ భూమయ్య నిలదీసి అడగగా వ్రజల సహకారం లేదని ఏ పని చేయలేమని శ్రీ అహ్మద్‌అలీ సమాధానమిచ్చారు.

జిల్లా పరిషత్ నుండి మంజూరయిన 4 బోరింగులు కొళాయిల ద్వారా నీళ్ళు అనలేరాని ప్రాంతాలలో వేయాలని శ్రీ ముత్తంగి లక్ష్మారెడ్డి కోరగా వెంటనే అందోలు వ్రజలులేని గ్రామంలో ఇంత వరకు ఒక్క బోరింగ్ కూడ లేదని మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నదని ఆ బోరింగులు గ్రామంలో వేయాలని గతనెలసమావేశంలో ఏర్పాటుచేసినట్లుగా నిర్ణయాలు తీసుకోవాలని అందోలు వ్రజలు కోరారు.

అందోలు గ్రామంలో మరికొన్ని రోడ్లు పైకిచిప్పి నడుపరాదడం లేదని ప్రజలు సభాధ్యక్షుకి తేగా. కార్యనిర్వాహణాధికారి సమాధానమిస్తూ సాంకేతిక అనుమతిరాగానే పనులుచేపడతామని అన్నారు.

కో-ఆప్షన్ సభ్యుడు మండల-కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పి. శివశంకర్ ప్రసంగిస్తూ సభలో ఏవైతే చర్చించుకుంటూనో అవి కార్యరూపం దాల్చక ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా ఉందని అయన ఆరోపించారు.

ఎండకాలంలో కూడాపంపులను నడుపుకుంటున్న కారణంగానే ఈ పట్టణంలో మంచినీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చిందని ఈ విషయంలో కార్య నిర్వాహణాధికారి. సర్పంచ్ ఏంచేస్తున్నారని శ్రీ శివశంకర్ ప్రశ్నించారు.

ఈ పట్టణంలోని కొన్ని వార్డులలో నీళ్ళపైప్ లైనుకు తరంటు మోటార్లు పెట్టుకొని, మిగతా వారికి రాకుండా చేస్తున్నా గ్రామ పంచాయతీ అధికారులు చూసీ, చూడనట్లు వ్యవహరించటంపట్ల అయన విరసన వ్యక్తంచేశారు.

బోరింగ్‌లు అన్ని చోట్లా చేయటంలేదని అందోలు వెద్దులో ఒకటి మాత్రమే వరిచేస్తోందని మంజీరలో ఒక బోరింగ్‌పేస్తే పుష్కలంగా నీరు లభ్యం కావచ్చునేమోనని శ్రీ శివశంకర్ సూచించారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. నారాయణ కోరినట్లు 6 ఎకరాల స్థలం స్మశాన వాటికకు కేటాయించాలని అయన కోరారు.

అందోలు గ్రామానికి చెందిన శ్రీ రాంరెడ్డి తన స్వంత బోరింగ్‌నుండి వగలు వంట పాత్రలకు వాడుకొని, రాత్రిఅంతా ప్రజలకు ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు ప్రజల తరపున సర్పంచ్ శ్రీ డి. గాలయ్య శ్రీరాంరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అందోలు-జోగిపేట ఉప సర్పంచ్ శ్రీ వాసయ్య వందన సమర్పణచేశారు.

కాంగ్రెస్ (ఐ) వ్యవస్థాగత ఎన్నికలు తేదీలలో మార్పు

న్యూఢిల్లీ, మే 3

వ్యవస్థాగత కాంగ్రెసు (ఐ) ఎన్నికలలో కొన్ని మార్పులు వచ్చాయి.

ఎన్నికలు జూలైమాసాంతానికి కాక ఆగస్టు 15వ తేదీ నాటికి పూర్తవుతాయి.

దరఖాస్తులపై ఏర్పాటులను జిల్లాకమిటీ పని ఈ నెల 19కి ముగుస్తుంది. ప్రదేశ్ స్క్రూటినీ కమిటీ జూన్ 5నాటికి నిర్ణయం తీసుకుంటుంది. ఏ ఐ సి సి కి అప్పీళ్ల వంపించుకోవడానికి జూన్ 15 గడువు తేదీ.

ఖరారయిన అభ్యర్థుల జాబితా జూన్ 25 నాటికి ప్రకటిస్తారు.

ప్రాదేశిక కమిటీ కార్యవర్గంఎన్నికలు జూలై 5. పబ్లిసిటీ కమిటీ. డి సి సి ఎన్నిక,

కాంగ్రెస్ ప్రెసిడెంట్. పి.సి.సి. కార్యవర్గం. ఎన్నికలు.

కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎన్నికలకు నామినేషన్ జూలై 25. అదేరోజున అభ్యర్థుల జాబితా ప్రకటన. ఉపసంహరణకు ఆగస్టు 1.అవసరమైతే ఎన్నిక 5.

రష్యాలో భారత్ ఉత్సవం

న్యూఢిల్లీ, మే 3

భారత్ ఉత్సవాన్ని 1987 జూన్ నుండి 1988 జూన్ వరకు రష్యాలోను 1988 ఏప్రిల్ నుండి 1988 అక్టోబరు వరకు జరపటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని రాజ్యసభలో విద్యా సాంస్కృతిక సహాయ మంత్రి శ్రీమతి సుశీలా రోహత్గి తెలిపారు. రష్యాలో 1987 నవంబరు నుండి 1988 నవంబరు వరకు రష్యా ఉత్సవాన్ని భారత్‌లో నిర్వహిస్తారని. 1987 శీతాకాలంలో జపాన్. 1988 చివరలో ఫ్రాన్స్. తమ తమ ఉత్సవాలను యిక్కడ నిర్వహిస్తాయని ఆమె తెలిపారు.

శింగనమల సమితిలో మంచినీటి ఎద్దడి

శింగనమల, మే 3

సమితిలోని అనేక గ్రామాలలో మంచినీటి ఎద్దడి ప్రారంభమయ్యింది. ఉన్న బోరుబావులలో నీరు సరిగా రావడంలేదు. బావులు ఎండిపోయాయి.

సమితిలోని బి. పప్పూడు, శివపురం, జంబులదిన్నె, గోవిందంపల్లి, మదిరేపల్లి, తోలూడు, రంగాపురం, గూగూడు తదితర గ్రామాలలో పరిస్థితి అధ్వాన్నంగా వుందని సర్వసభ్య సమావేశంలో సర్పంచులు తెలిపారు.

గంగనవల్లి గ్రామంలో వున్న 3బోరులలో రెండు పని చేయడంలేదని వున్న ఒక్క బోరు మంచినీటిని సరిగా సరఫరా చేయలేకపోవడంతో గ్రామస్థులు దూరాన వున్న తోటల నుంచి డ్రమ్ములలో నీరు తెచ్చుకొంటున్నారని గ్రామసర్పంచ్ శ్రీ పండితరాయుడు తెలిపారు.

పేటిఒడ్డున వున్న ఉల్లికల్లు గ్రామంలో కూడా మంచినీటి ఎద్దడి వున్నట్లు తెలుపోంది. (కం)

అనంతపురంలో సాంకేతిక శిక్షణా కోర్సు

హైదరాబాద్, మే 3

అనంతపురంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మే 10 వ తేదీ నుండి ఆదివారాలపాటు సాంకేతిక శిక్షణా కోర్సును నిర్వహిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ దుర్గాప్రసాద్ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు. ఈశిక్షణ కుట్టు ఎ. బ్రాయిడరీ డ్రాయింగ్, టైప్ రైటింగ్. వ్యవసాయం, నేత, వడ్రంగం సంగీతం గణాంకాలలో శిక్షణ విస్తారని కూడా అయన చెప్పారు. ఇందులో చేరదలచిన అభ్యర్థులు మే 5 వ తేదీలోగా అనంతపురంజిల్లా విద్యాశాఖాధికారికి దరఖాస్తులు పంపుకోవాలి.

గవర్నరు గద్వాల పర్యటన

హైదరాబాద్, మే 3:

రాష్ట్ర గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి, మహబూబ్ నగర్ జిల్లాలో గద్వాలను మే 5 న సందర్శిస్తారు.

అమె ఒకరోజు పర్యటనలో, జూరాల ప్రాజెక్టును, గద్వాల చేనేత జరీ చీరల ప్రదర్శనను, ఖాదీ భవన్‌ను సందర్శిస్తారు. స్వాతంత్ర్యయోధుల సమావేశంలో అమె పాల్గొంటారు.

ఆర్. బి. ఐ. ప్రమోషన్ పథకం సక్రమమే : సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మే 3

రిజర్వ్ బాంకు 1972 సర్క్యులరు ప్రకారం పేర్కొనబడిన స్టాఫ్ అసిస్టెంట్స్ గ్రేడ్ 2 ప్రమోషన్ పథకం, క్లాజు 2 (ఎ)(1)లో కొంత భాగాన్ని కొట్టివేస్తూ బొంబాయి హైకోర్టు నాగపూరు బెంచి 1981 మార్చి 19 న యిచ్చిన తీర్పును సుప్రీంకోర్టు త్రోసి వుచ్చింది.

న్యాయమూర్తులు శ్రీ పాఠక్ శ్రీ నయ్యర్ సాబి ముఖర్జీలతో కూడిన డివిజన్ బెంచి రిజర్వ్ బాంకు దాఖలు చేసిన అప్పీలును అంగీకరించింది.

ఒక కేంద్రంలో ఏర్పడే ఖాళీలకు మెంబ్లు పెరిగిన డి. ఏ. లు రీగ్రూపింగు రెట్టింపు సంఖ్యలో వుండే అభ్యర్థులు మాత్రమే డిపార్టుమెంటల్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని కొట్టి వేయబడిన క్లాజులో పేర్కొనబడింది. ప్రమోషన్‌కు కూడా అర్హులని తెలుపబడింది.

బాంకు సవరించిన ప్రమోషన్ పథకం అభ్యర్థిక సంఖ్యాకులకు అంగీకారయోగ్యమయింది, కనుక అది న్యాయ మయినది, సముచిత మయినదిగా సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన జడింది.

ఈ సవరణ రాజ్యాంగం 14వ అధికరణానికిగాని 16వ అధికరణానికి గాని వుల్లంఘనగా భావించరాదని న్యాయమూర్తులు స్పష్టం చేశారు.

బాంకు చేసిన 1983 ఫిబ్రవరి ద్వితీయ సవరణకు కూడా సుప్రీంకోర్టు ధృవపరచింది. 1984 మే 22 ఉత్తర్వు ద్వారా గాలించిన శాశ్వతిక ప్రమోషన్లు ఖరారు చేయాలని ఆదేశించింది.

ప్రమోషన్ పథకం ఎంతో శ్రద్ధగా ఆలోచించి రూపొందించినట్టదని బాంకు ఏర్పరచినప్పట్నుంచి అమలులో వుంటున్నదని, తరచుసవరణలు చేయబడినవని కనుక దానిని పూర్తిగా మార్చివేయడం భావ్యం కాదని సుప్రీం కోర్టు మాదిరిందింది.

దరఖాస్తుదారులు పథకంలో మార్పు అభ్యర్థుల ప్రతిభను గుర్తించలదని. కేవలం సంఖ్యను పరిగణనలోకి తీసుకున్నదని వాదించారు.

గృహప్రవేశం

బంజారాహిల్సు వైమాన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ పి. సిహెచ్. జోగిరాజుకు, రీజినల్ డైరక్టరు శ్రీ గోవరన్ చార్టర్ అందిస్తున్న దృశ్యం.


మే 1-15 సంచిక
5 కథలు 3 సీరియల్స్ చూశారా? మీకు నచ్చినవో కథలు

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయనామ సం. చైత్రమాస బ. ఏకాదశి: ఆదివారం

1986 వ సం. మే 4: ఆదివారం. బ. ఏకాదశి: రా. 8-32 తా: రా. 10-44. శేష వర్జ్యం: 5-49 వరకు.

1986వ సం. మే 5: సోమవారం. బ. ద్వాదశి: రా. 9-44. ఉ. భా: రా. 12-35. వర్జ్యం: ప. 9-04 మొదలు. 10-48 వరకు.

శ్రీ క్షయనామ సం. చైత్రమాస బ. ఏకాదశి : 4-5-1986 ఆదివారం

కరుణకుమార కథలు

తెలుగు కథకు పుష్టిని, తుష్టిని కలగ చేసిన కథారచయితలలో కరుణకుమార ఒకడు. ఈయన అసలు పేరు కందుకూరి అనంతం. కుమారుడుగా 1934 ఆ ప్రాంతాల కథలు రాయటం మొదలు పెట్టిన కరుణకుమారగాడు నురజేంచే వరకూరాస్తూనే ఉన్నాడు. అయన రాసిన కథలన్నీ దరిదాపుగా భారతి, ఆంధ్ర పత్రిక ఉగాది సంచికల్లోనే అచ్చు అయినై. కరుణకుమార్‌గారి కథలమీద అయన వృత్తిప్రభావంబాగా పనిచేసింది. పుట్టి పెరిగింది. పశ్చిమగోదావరి. విజయ నగరం జిల్లాల్లో అయిన వృత్తిరీత్యా ఆయన ఎక్కువ భాగం రాయలసీమ ప్రాంతంలో జీవించాడు. ఆ ప్రాంతపు గ్రామీణ వాతావరణం అయన్ను బాగా ప్రభావితంచేసింది. అందుచేతనే ఆయన కథల్లో గ్రామీణవ్యవస్థ ఎక్కువగా చోటు చేసుకుంది.

"కరుణ కుమార కథలు" అన్న పేరులో అధునిక వాఙ్మయ కుటీరం మదరాసువాడు ఆకలిమంటలు, కొత్త చెప్పులు, సన్మానం వెంకన్న, పెండ్లి ముచ్చట, పోలయ కథలను ఒక సంపుటంగా 1939లో అచ్చువేశాడు. టార్చి లైటు, 512. పళువుల కొతం. కయ్యా-కాలువ, బిళ్ళల మొలతాడు అనే కథలను సన్నజీవాలు పేదలో సంస్కృతి నిలయం మదరాసువాడు ఒక సంకలనంగా అచ్చువేసాడు. ప్రస్తుత సమీక్ష సంకలనం విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్ వాడు విజయవాదమంచి వేసింది. ఈ సంకలనం పేరుకూడా కరుణ కుమార కథలే. దీంట్లో కొత్తచెప్పులు, పోలయ్య, పళువుల కొతం, కయ్యా-కాలువ, మొక్కుబడి, దరిద్రవరం, సేవాదర్శం, తనువిప్పు, జాకీ. గ్రాంధిక భాషావాది అనే పది కథలున్నై. ఈ మూడు సంకలనాల్లోనూ జేరని కరుణ కుమార కథలు ఇంకా చాలా ఉన్నై. వాటిని కూడా విశాలాంధ్రవాడు అచ్చువేస్తే బాగుండుకదా! ఈమధ్య ఒక ప్రబుద్ధుడు తిలక్‌ని కమ్యూనిస్టు అని భ్రమపడి తిలక్ కవితలను విశాలాంధ్రవాడు అచ్చు వేశారని రెచ్చిపోయాడు. కందుకూరిగాని, గురజాడగాని, ఈ కరుణ కుమారగాని కమ్యూనిస్టులు కాదు, కొంత మందికి బుద్ధి మోకాళ్లో ఉంటుంది అనుకుంటా.

ఏమని కరుణకుమార అని మరోపేరు పెట్టుకున్నాడోగాని అయన కథల్లో కనిపించేదంతా కరుణే. గ్రామీణ జీవితంలోని వాస్తవికతనంతా వొదని పట్టాడు తన కథల్లో కరుణ కుమార. మూడ నమ్మకాలు. అజ్ఞానం. దారిద్ర్యం- ధనహంకారం. అధికారాహంకారం ఇవన్నీ గ్రామీణ జీవితాన్ని ఏవిధంగా ధ్వంసం చేస్తున్నదీ, అందువల్ల బీద జనం ఎట్లా

వారానికోరోజు

హడిపోతున్నదీ తనకథల్లో బాగా చిత్రించాడు. కథనడపటంలో కరుణకుమారది ఒక విశిష్టమైన పద్ధతి. భాషా శైలిజం వెతికినా దొరకదు. కథను చివరంతా ఉత్కంఠతో చదివిం చేసే ఒక లక్షణం ఈయన కథల్లో తీవ్రంగా కనబడుకుంది. గుండెను ఏండె చేసే ఘట్టమైనా సరే ఏ మాత్రం తొందరపాటు కాని. అవసర ఉద్రేకంకాని. సిద్ధాంత పరమైన ఉపన్యాసాలు కాని ఏకథలోదూ కనపడవు. ఎక్కడైన కించిత్ ఆశావాదం తొంగి చూస్తుందే మోకాని కథలన్నీ యదార్థ్యంతోనే ముగుస్తై.

కొత్త చెప్పులు కథలో కరుణ కుమారగారి ముగింపు పద్ధతి ఒక సెంటిమెంట్‌తో కూటిన ఆశావాదం అనుకోవచ్చు. ఎంచేతంటే కొత్తచెప్పులు అనుకున్న శేదికి తేలేకపోయినందుకు చిన్నపరెడ్డి కొట్టిన దెబ్బకు నరిని చచ్చిపోయింది. ఆ కొత్త చెప్పులే చిన్నపరెడ్డి కాళ్ళను కరిచి చివరకు భయంకరమైన అతని మరణానికి దారితీయటం రచయిత సెంటిమెంటేగాని మరొకటి కాదు. మాల, మాదిగల్లోనూ. ఇతర ఐదు గు వర్గాల్లోనూ ఈ కథలో కనిపించే సంఘటితశక్తి కాలక్రమంలో వాళ్ళలో బీడగట్టుతున్న సామాజిక చైతన్యానికి నిదర్శనంగా పరగణించవచ్చు. కయ్యా-కాలువ కథలో లచ్చమ్మ పాత్ర అనాటి భూస్వామిక దౌర్జన్యానికి ప్రతిరూపమే, అధికారంలంతా అర్థంగాకె అమ్మాడు పోవటం, భూస్వామ్య సంస్కృతికి దాసోహమనటం ఈ కథలో చూస్తాం. ఈ సంస్కృతిక్రింది వర్గాల మనుషుల్ని ఏ విధంగా దోపిడీ చేస్తున్నదో, వారి మీద ఏ విధంగా దౌర్జన్యాలు జరుగుతున్నాయో ఈ కథలోనే కళ్ళకు కట్టినట్టు చిత్రించాడు రచయిత. పళువుల కొతం కూడా ఇదేవిధమైనకథ. దీంట్లో ఇంకొక వాస్తవికత ఉన్నది. భూస్వాములు పన్నే పన్నాగాల్లో క్రింది జనం అమాయకంగా పడిపోవటం కనబడుతుంది. పెంచిలీ, రొబ్బిడు ఇద్దరూవాకిరీ చేసుకొని బతికే వాళ్ళే, ఇద్దరూ పెళ్ళి చేసుకునేందుకు నిర్ణయం గా ఉన్నారు. రాయుడు పెందలినికోరి విపలమై పనిన దుష్టపన్నాగానికి పెందలి బలైపోయింది రొబ్బిడె అనుమానం నిరాధారమని వాడికే తెలిస్తే పరిణామం మేటా ఉంటుంది? అని ప్రశ్నించుకునేందుకు కరుణ కుమార కాలం ఆ ప్రశ్నకు జవాబీయలేదు. మనుషుల్ని, అనాగరికంగానూ, అజ్ఞానంగానూ దారిద్ర్యంలోనూ ఉంచటానికి ఉన్నత వర్గాలు ఎప్పుడూ ప్రయత్నిస్తాయి. ఆ ప్రయత్నంలో క్రింది మనుషులు అలవోకగా పడిపోతారు.

జాకీ కథ ఇదారా వారి సంస్కృతికి నిదర్శనం. ఆ సంస్కృతిలో పైనుంచి క్రిందదాకా ఉద్యోగులు ప్రజల్ని దోచుకు తినటం, జమీందార్ల వైయక్తిక ఉన్మాదాలకి ప్రజలు పన్నులు కట్టడం ఈ కథలో ప్రతి సన్నివేశంలోనూ స్పష్టంగా కనబడుతుంది.

మొక్కుబడికథ అజ్ఞానానికి, మార్గజ్ఞానికి పరాకాష్ఠ జంతువులిని ఈ కథలో కరుణకుమార్ చెప్పిన పద్ధతిలో అయన పరిశీలనానుభవం ప్రత్యక్షరగోచరం. పరిదర్శనం కథపై అధికారి అగ్రహాను గ్రహాలు క్రింది ఉద్యోగిపై ఎట్లాపని చేస్తాయో తెలుపుతుంది. గ్రాంధికభాషావాది రేడియోనాటకలాంటిది. కథఅంతా పాత్రల సంభాషణే. ఈ కథలో భాషట్ల కరుణకుమార్‌గారి అభిప్రాయాలు ఆయనముందుమాట మనకర్థమౌతై. ఈ కథలోహాస్యం, చమత్కృతి ఉన్నత స్థాయికి చేరినై. వీరగ్రాంధికవాది పర బ్రహ్మశాస్త్రి బతనలోనేకాక జీవితంలో కూడా గ్రాంధికాంధ్రంలోనే సంభాషిందాలని, యావదాంధ్ర దేశంలోనూ ఈ ఉద్యమం తీవ్రతరం చెయ్యాలనికోరి ముందుగా ఆ సంస్కరణను తన భార్య, కుమారుడులోనే అరంభించివరకుగ్రస్తుపట్టిన విధం ఈ రచనలో వడువుతుంటే ఇంత చాదస్తులు కూడా ఈ సమాజంలో ఉన్నారా అని అనిపిస్తుంది గాని అది మమ్మాటికీ నిజమని అదాళ్ళలో కొంతమంది గ్రాంధికవాదుల కథల ఇప్పుడు చెప్పుకునే వాళ్ళకు తెలుస్తుంది.

ప్రాణంలో తొణికిసలాడే ఇట్లాంటి కథల్ని విశాలాంధ్రవాడు ఈ తరానికి అందించటం అనందించతగ్గ విషయం. ఒక మంచి పని చెసుక రంధ్రాన్వేషణ చెప్పటం ఎప్పుడూ ఉంటుంది. లోకం ఎప్పుడూ పురోగమన శీలం కాబట్టి, రంధ్రాన్వేషకులది పాత్రాధ్ర మనం కాబట్టి ప్రజలెప్పుడూ మొదట వజ్రానే నిలబడతారు. ఇలాంటికథలు ఇంకా ఎన్ని వస్తేరంనాటి భావ ధారిద్యం అంతం అవుతుంది.

-టి. ఎల్. కాంతారావు

బర్నాలా తెగింపు

—*—

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ బర్నాలా ఎలాగైతేనేమి ధైర్యంచేసి అమృత్‌సర్ బంగారు గుడిలోకి పోలీసువారిని పంపించారు. వివిధ వ్యాఖ్యాతలు అన్నట్లే ఈసారి పోలీసు వారిని దౌర్జన్యవాదులు అంతగా ఎదిరించలేదు. కాని వారికి అసలే ఎదురులేకుండా పోయినదనటంకూడా సరికాదు. అలాగ జరగకపోతేనే ఆశ్చర్యంకాని జరిగితే కాదు - ఇంతకాలం తమకి ఇష్టంవచ్చినట్లుచేసినవారు కొంచెం కూడా పోట్లాడకుండా లొంగిపోరు. అయితే, "పంత్ సంఘం" వారు అయిదుమంది వారి నాయకులతోసహా తప్పించుకుపోయారు. పోలీసుదాడి ముందుగానే వార్త పొక్కిపోయిందని పంజాబు పోలీసుయొక్క డైరెక్టర్ జనరల్ శ్రీ రిబెయిరో అంగీకరించారు. దృఢంగా వర్య తీసుకున్నందుకు శ్రీ బర్నాలాని అన్నిరకాలవారూ పొగుడుతున్నారు. ఆయన తెగించినందుకు తప్పకుండా ప్రశంసనీయులేకాని ముఖ్యమంత్రి పదవిలో ఉన్నవారు అంతు లేకుండా నీళ్ళు నములుతూ కూర్చుంటే వారి పేరుప్రతిష్టలు అన్నివిధాలుగాను దెబ్బతింటాయనటంలో సందేహం లేదు.

శ్రీమతి ఇందిరాగాంధీ అకాలీలు కొందరిని ప్రోత్సహించారంటారు. శ్రీ బర్నాలా స్వయంగా అకాలీ పార్టికి చెందినవాడే. ఆమె 'నీలం నక్షత్రం చర్య' తీసుకుని నిందకి గురి అయ్యారు. శ్రీ బర్నాలా చేసినదిమాత్రం అంతగా వేరైన పని అనవచ్చునా? కనీసం అకాలీలని అకాలీలచేతనే అణచివేయిస్తున్నారు శ్రీ రాజీవ్‌గాంధీ అని ఎవరైనా సమాధానం ఇవ్వవచ్చు. కీ. శే. జర్నయిల్‌సింగ్ భింద్రాన్‌వాలేని తక్కిన అకాలీలమీదికి ఉసికొల్పటానికే కాంగ్రెసు (ఐ) వారు ప్రయత్నించారన్న వ్యాఖ్యని ఈ సందర్భంలో మరిచిపోరాదు. నీది ఏమైనప్పటికి అధికారంలో ఉన్నవారికి భయం తగ్గితే కొంత మంచి జరగవచ్చు.

ఒక మసీదునికాని, ఒక హిందూ దేవాలయాన్నికాని, ఒక చర్చినికాని ఎవరైనా దౌర్జన్యవాదుల స్థావరంగా మార్చిపట్లయితే అధికారంలో ఉన్నవారు వూరుకుంటారా? సిక్కుమతానికి చెందినవారు మాత్రం గురుద్వారాలని ఆయుధాల నిలయాలుగా మార్చివేస్తే ప్రభుత్వాన్ని నడిపేవారు చూస్తూ వూరుకోవాలా? మొదటినుంచి కొందరు సిక్కులకి అన్యాయం జరిగిపోయిందనే ప్రచారం చేస్తూ వచ్చారు. ఆ అన్యాయాలు ఏమిటో ఎవరూ స్పష్టంగా చెప్పరు. పంజాబులోహిందువులుగా పరిగణించబడేవారి శాతం 50 కన్నా కొంచం తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. సిక్కులు అందరూ కూడా తాము హిందువులకన్నా ఎక్కువ భిన్నంగా ఉండే వారమని అనుకోవటంలేదు. అయినప్పటికి ఆ రాష్ట్రంలో సిక్కులకే అన్ని పెద్ద పదవులూ లభిస్తున్నాయి.

కాంగ్రెసు, జనతా, అకాలీ పార్టీలలో ఎవరిది పైచెయ్యి అయినా సరే సిక్కుమతానికి చెందినవారే ముఖ్యమంత్రిగా ఉంటున్నారు. ఇది అతివాదులకి చాలటంలేదు. వారికి భయపడినవారు ఏవిధంగానూ లాభం పొందలేదు. శ్రీ బర్నాలా ముఖ్యమంత్రి అయిన తరువాతకూడా దౌర్జన్యాలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరికి ఆయన విసిగిపోయి శ్రీమతి ఇందిరాగాంధీ తీసుకున్న చర్యనే తీసుకున్నారు. ఆమె హిందూమతానికి చెందిన వ్యక్తిగా గుర్తించబడితే ఈయన సిక్కుమతంవారుగా గుర్తించబడుతున్నారు. అందుచేతనే ఈసారి సాయుధదళాలు బంగారుగుడి ఆవరణలోకి వెళ్ళినందుకు సిక్కులలో పెద్దఎత్తున ఆందోళనకలుగలేదని వ్యాఖ్యాతలు అంటున్నారు.

అవివేకం

అర్యా, మన ముఖ్యమంత్రి శ్రీ యన్టీ రామారావు పని కట్టుకొని కేంద్రాన్ని విమర్శించడం మిక్కిలి అవివేకం అని పించకమానదు. రాష్ట్రాన్ని ఎన్నో విధాలుగా వెనుకకు నడిపిస్తున్న యన్టీఆర్ కేంద్ర విధానాలను దుయ్యబట్టడం "ఎర గురిగింజ తననలుపు ఎడుగాదన్న సామెతలా ఉన్నది. గ్రామాధికారులర్దు, ఉద్యోగుల పదవీవిరమణలో 87కోట్ల నష్టపరిహారము. కాలేజి సర్వీసు కమిషను, రెండు రూపాయలబియ్యం(1కిలో) పథకం మొదలైన ఎన్నో అవివేకమైన చర్యలవలన రాష్ట్రం ఆర్థికంగానేకాక ఎన్నోవిధాలుగా పడుపుపోగొట్టుకుంది. ఎందరో ఉద్యోగులు బజారున పడ్డారు. నిరుద్యోగులు నిరాశతో కృంగిపోతున్నారు. అవినీతి, బంధుప్రీతి అకాశానికి పెరిగిపోయాయి. చెప్పేమాటలకు, చేసే పనులకు పొంతనలేదు. రాష్ట్రంలో ఎన్నో విశ్వవిద్యాలయాలకు శంకుస్థాపనలు చేస్తున్న యన్టీఆర్, అధ్యాపకులపట్ల పక్షపాత ధోరణితో వ్యవహరించడం శోచనీయం ఇది మిక్కిలి అజ్ఞానంతోకూడిన చర్య. ప్రయివేటు కళాశాలల్లో జాత్యాధికంగా ఏళ్ళతరబడి పనిచేస్తున్న, లెక్చరర్లకు వేతనాలు చెల్లించకపోవడం వెట్టిచాకిరిని ప్రోత్సహించడం కాదా? మేధావులు, విజ్ఞులు సావధానంగా ఆలోచించి, తగుచర్య తీసుకొంటారని ఆశిస్తున్నాను.

డాక్టర్ వర్రే శేషగిరిరావు. తలగడదీవి కొత్తపాలెం. (కృష్ణా)-521 120.

కరెంటుబిల్లులు

అర్యా. విద్యుచ్ఛక్తిశాఖవారు గత 6 నెలలుగా మా గ్రామంలో కరెంటు బిల్లులు కట్టించుకొనుటలేదు. బిల్లు కలెక్టరులు "నిబంధనలమేరకు పని" అనే విధమంవల్ల బిల్లులు కట్టించుకొనుటలేదు. నిబంధనలమేరకు ఒక ఉద్యోగి 1500 సర్వీస్‌లనుండి బిల్లులు వసూలు చేయాలి కానీ చాలాకాలంగా వాడు 2500 సర్వీస్‌లనుండి వసూలు చేస్తున్నాడు. ఈ ఎమ్మెవల్ల చాలా మంది వినియోగదార్లకు అసౌకర్యం కలగటమేగాక, ఒకేసారి ఈ పెండింగ్ ఎమౌంట్ అంతా చెల్లించటం చాలా మందికి దుర్లభం అవుతుంది.

ప్రభుత్వానికి ఈ విషయంపై చీమకుట్టినట్టయినా లేకపోవటం విచారకరం.

కనుమూరి గణపతిరాజు, విస్సాకోడేరు-534 244

చలపతి-గణపతి — కళాభి



లేఖలు

రాయలు రాయలు రాయలు రాయలు రాయలు రాయలు రాయలు రాయలు రాయలు రాయలు

రోడ్డు దుస్థితి

అర్యా. అనకాపల్లిలో పంతొమ్మిదేడేరోడ్డు మొదలుకొని గ్రాండు వరకు ఉన్నరోడ్డు చాలాఅధ్వాన్న స్థితిలో వుంది. ఈ రోడ్డు జాతీయ రహదారి. ఆగుజవలన వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందిగా వుంది.

యల్లపు భాస్కరరావు, బద్దరామదాసు వీధి, గవరపాలెం, అనకాపల్లి-531002

ఇక్బాల్

అర్యా. ప్రఖ్యాత ఉర్దూకవి ఇక్బాల్ ఉర్దూ భాషాభివృద్ధికి, సాహిత్యానికి చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాద్ నగరంలో "ఇక్బాల్ స్మారకచిహ్నం"ను ఏర్పాటుచేస్తానని ముఖ్యమంత్రి శ్రీ రామారావు ప్రకటించడం హర్షదాయకం. "ఇక్బాల్ స్మారకచిహ్నం"లో పాటు రాష్ట్రంలో ఉర్దూను రెండవ భాషగా ప్రకటించి, దాని అభివృద్ధికి కృషిచేస్తే రాష్ట్రంలోని ఉర్దూ అభిమానులు సంతోషిస్తారు. ముఖ్యమంత్రి సభలలో ఉర్దూ మాట్లాడినంత మాత్రాన ఉర్దూ భాషాభివృద్ధి చెందదు. దానిని కార్యరూపంలో పెట్టి తెలుగుతోపాటు ఉర్దూనుకూడా అభివృద్ధిపరిస్తేఅప్పుడు ముఖ్యమంత్రికి ఉర్దూభాషపై ఉన్న అభిమానం, శ్రద్ధ బయటపడతాయి. "అంతర్జాతీయ స్థాయి ఇక్బాల్ సదస్సు"ను ఏర్పాటుచేసిన "హైదరాబాద్ ఇక్బాల్ అకాడమీ" వారికి మా హృదయపూర్వక అభినందనలు. ఈ సందర్భంగా ఇక్బాల్ ప్రత్యేక తపాలా కవరును విడుదలచేయటం అభినందనీయం.

-యం. డి. అబ్దుల్‌సత్తార్, ఇరవరం, పెద్ద మసీదు వీధి, కాకినాడ, (గుంటూరు).

డిగ్రీ కళాశాల

అర్యా. ద్రాక్షారామ గ్రామంలో డిగ్రీ కళాశాల కావలయును. 2000మంది విద్యార్థులు డిగ్రీచదువుటకొరకు పొరుగు పట్టణాలు వెళ్ళవలసి వస్తోంది.

వి. అద్వైత దీపక్, వేగాయమ్మపేట ద్రాక్షారామము (తూ॥గో)

వృద్ధ పెన్షనరులు

అర్యా, తమ జీవితాలు ప్రజాసేవకే అంకితంచేసిన స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ సంస్థలలో ఎనలేని సేవచేసి, రిటైరైన పెన్షనర్లు, దీర్ఘరోగాలతో బక్కచిక్కి, చూపు అనక భార్యాబిడ్డలతో, బదుగువర్గాలకన్నా, దుర్భరదుస్థితిలో బ్రతుకు ఈడుస్తూ ప్రభుత్వం, యిచ్చే అతిస్వల్ప పెన్షన్ కొరకు అనేక దురవస్థలు పడుచున్నారు

రాష్ట్రంలో, కొన్ని ట్రెజరీ ఆఫీసుల వద్ద రద్దీన, సౌకర్యాలులేక, ఎక్కువ సమయం, కూర్చోలేక, నిలబడలేక, ఎండా, వానలకు, తట్టుకోలేక, అక్కడున్న, చెట్లక్రింద పడిగాపులుపడి, వృద్ధ పెన్షనర్లు పరితపిస్తున్నారు. పెన్షన్ చెల్లించడంలో కూడా జాప్యం ఇదుగు చున్నది. దూరంనుంచి వచ్చినవారి దుస్థితి, చెప్పనలవికాదు.

డొంకాడ సత్యనారాయణమూర్తి, రాష్ట్ర పెన్షనర్ల సంఘ ప్రతినిధి పెద్దాపురం-533 437

ఉత్తరకాండ

-యమిశేల పద్మనాభస్వామి

14వ సర్గ

తంతు రాజన్: దశగ్రీవం ప్రవిశంతం నిశాచరం
సూర్యభాతు రితిజ్ఞాత్వా ద్వారపాలో న్యవారయత్ 25

అలాగు ద్వారంలోకి ప్రవేశించిన రావణుణ్ణి చూసి అక్కడ కాపున్న యక్షుడు సూర్యపాలుడు అపి పేదగల కూడదు అడ్డుకున్నాడు.

స వార్యమాణో యక్షేణ ప్రవివేశ నిశాచరః
యదాదు వారితో రామ: న వ్యతిష్ఠత్య రాక్షసః 26

ద్వారపాలకులలో గట్టివాడుగా పేరు పెంపులుగల సూర్యపాలుడు అలా అడ్డుకున్నాడే గాని ఆ రాక్షసరాజు అడ్డు నడతాడా? నిర్లక్ష్యంగా లోపలకు ప్రవేశించాడు.

తతస్తోరణ ముత్పట్య తేన యక్షేణ తాడితః
రుధిరం ప్రస్రవన్ భాతిశైలో ధాతు స్రవైరివ 27

చూశాడు సూర్యపాలుడు, తోరణ దండం పెల్లగించాడు బలంగాఒక దెబ్బవేశాడు. ఆ దెబ్బకి నెత్తురు కారుతూ రావణుడు ధాతు రాగముతో కొండలాగా మెరుగెక్కాడు.

(సశేషం)

తెలుగు సినీ తారలు

(గత సంచిక తరువాయి)

67 దాదాపు నాలుగు నెలలు గడిచిపోయాయి. విశ్వనాథ్ పేరేమోళ్ళు చేస్తున్న ఆలోచనలు మాత్రం మజాత నుంచి తొలగిపోలేదు. నిజాని కతను ప్రేయసి నుంచి వేడు పడ్డాక ఓ కొత్త జీవితానికి అలవాటు పడ్డాడు. పిచ్చిగా గీతలు గీస్తుంటే అది ఏవో రూపం లేని బొమ్మలుగా తయారయాయి. శ్రద్ధ, పట్టుదల, పరదా అతన్ని మరింతగా ఆవరించాయి. ఆ గీతలకు వూపిరి, ప్రాణత అప్రయత్నంగానే కలిగాయి. సుజాత అతన్ని పరోక్షంగా వెంటాడుతూనేవుంది. పిచ్చిగీతలు బొమ్మలయ్యాయి. నిర్విరామంగా వేసే బొమ్మలు తెలియకుండానే అందమైనదిగా తయారయ్యాయి. తన ప్రేయసి యీ విధంగా తనకు మేలే చేసిందని ఎప్పుడూ అనుకుంటూనే వుంటాడు.

ఇలా వుండగా ఓరోజు సుజాతకు విశ్వనాథ్ టేబుల్ మీద పాత రికార్డుల క్రింద ఓ కవరు దొరికింది. ఓ సారి చుట్టూ చూసి కవరును తీసుకుని అక్కడ్నుంచి కదిలింది. ఆత్రం. ఆరాటం ఆమెను వెంటాడుతుంటే కవరు చూసిందామె. అందులో కుతలేఖ. ఓ ఉత్తరం వున్నాయి. ఆమె కళ్ళు ఉత్తరం చదవసాగాయి.

"విశ్వనాథ్ గారికి నమస్కారం మీదు ఆ రోజు కలిసిన వేళ నాకు జీవితంలో మరుపులేని రోజు... ఓ మంచి రోజుగా మిగిలింది. అదృష్టం వస్తు యింత త్వరగా వరిస్తుందని నేనసుకోలేదు. మీదు చూసిన పెళ్ళి కూతురిని నేను. పెళ్ళి చేసుకున్నాను. నాకు ఉద్యోగం కూడా వచ్చింది. పెళ్ళికి మిమ్మల్ని ఆహ్వానించాలను, కున్నానుకాని కుదరలేదు. ఆకుతలేఖను ఇప్పుడు పంపిస్తున్నందుకు మరోలా భావించకండి. మీకు వీలయినప్పుడు మా యింటికి రావలసిందని కోరుతున్నాను. నాకు చేసిన సాయానికి కృతజ్ఞుడిని.

మీ అవరచితుడు.

సుజాతకు అనుకోకుండానే ఏడుపొచ్చేసింది, తనెంత తెలివి తక్కువగా ప్రవర్తించిందో గుర్తుకొచ్చింది. తొందరపాటు ఎంత పని చేసింది? ఏమని క్షమాపణ చెప్పుకోవాలి! తను కడుపులో పెదుగుతున్న విశ్వనాథ్ రూపానికే క్షమాపణ చెప్పుకొంది. అయినా ఏదో లోటు. ఆమెకిప్పుడు విసారి ప్రియుడుని చూడాలని... మాట్లాడాలని ... వుంది, కాని తనిప్పుడు గర్భవతి భార్య! భర్తకు తెలిస్తే... తన జీవితం నిలబడాలంటే తనింక విశ్వనాథ్‌ని కోరకోలేదు. తనకు మిగిలింది కడుపులో పెదుగుతున్న అతని రూపం ఒక్కటే! ఈ జన్మకు యింతే కాబోలు... రాజీపడటం తప్ప మరో గత్యంతరం లేదు.

తనదీ ఓ పెళ్ళేనా? ఇది వింత కాపురం మనస్పర్థలు లేకుండా, అనుమానాలకు ఆస్కారం లేకుండా యిద్దరూ చెరో చోట ఉద్యోగం! ఇప్పుడు తన భర్త... విశ్వనాథ్ ఒకే చోట ఉద్యోగులు. ఇందులో ఏ ఒక్కరైనా రెండో వారితో పరిచయం చేసుకుంటే తన విషయం బయట పడుతుంది. అప్పుడు ఏమవుతుంది! అందుకే ఆమె దేవుడిని ప్రార్థిస్తోంది. వారికి పరిచయం కలగకూడదని. ఒక చోట కలిగితే స్నేహితులు కాకూడదని. కర్మకాలి అయితే ప్రేమాయణం గురించి మాత్రం బయటపడకూడదని... ...

బిడ్డకి మరో సంఘటన కూడా అప్పుడే జరిగింది. విశ్వనాథ్ పెళ్ళి చూపుల నుంచి తిరిగొచ్చాక, కాంతమ్మతో తనకా అమ్మాయి నచ్చలేదనే చెప్పాడు. తను చెప్పకపోయినా ఆ విషయం ఆ దంపతులకు తెలియకపోదు! తనకు కొత్త ఉద్యోగం వచ్చాక సుజాతకు యీ సంగతి చెప్పాలను కున్నాడు కూడా. కాని అతనికి ధైర్యం చాలలేదు. అందుకే వాళ్ళ హెడ్ క్లార్కుతో ఆమెకు చెప్పమని చెప్పిపోయాడు.

ఏది జరగకూడదనుకుంటామో అది జరగటం జీవితం. జరిగినవన్నీ అనుకున్నామని కాదేమో! ఈ రెండింటికి మధ్య వున్నదే మనకు అంతుబట్టని తెలియని వేదాంతం కాబోలు!

★ ★ ★

నూతనలో పెళ్ళయ్యాక చక్రవర్తి నాలుగు నెలలకు ఆమె దగ్గరికెళ్ళాడు. నిజానికతడు భార్య కోసం రాదు. తల్లిని చూసేందుకు కొడుకు వచ్చిన వేళా విశేషం వల్ల అంని తల్లికిపుడు ఆరోగ్యం బాగానే వుంటోంది కాని శ్రేష్ఠ వ్యాధి చెట్టు చాటు దాగిన శత్రువులాటిది. ఏ క్షణంలో అయినా కొంప ముంచవచ్చు

(ఇంకా వుంది)

దినఫలం

4 5 1986 ఆదివారం శక సం 1908. వైశాఖం-14

మేషం — దినమంతా హడావుడి. దాగా కావలసిన వారితో ఘర్షణ, ఇతర ప్రస్తావనలు, చేసే పనులందు అటంకాలు, చేసిన పనినే మరలా చేయవలసి రావటం దిన ప్రసాదం. జాగ్రత్త!

వృషభం — నూతన వ్యవహారాలందు తలదూర్చటం, సంఘసేవకు పడుము కట్టటం, సాహితీరంగాన ప్రసిద్ధి లభించు కార్యక్రమమందు విమగ్నులు కావటం చెప్పదగిన అంశాలు.

మిథునం — లేనిపోని వ్యవహారాలందు జోక్యం, వృధా కాలక్షేపం, రావలసిన డబ్బునుగూర్చిన జాప్యత్రయం, అందుకై కాలవ్యయం యిబ్బంది పరిణామాలంటాయి.

కర్కాటకం — దాగా కావలసినవాడు యింటికి రానున్నాడు వారినిగూర్చి, వారి పనులను గమనించుటకై కాలక్షేపం, అలాయిలా తిరుగుచు డబ్బు పోగొట్టుకోటం కొందరు విషయంలో చెప్పవచ్చు.

సింహం — రాజకీయంగా, ఎంత యత్నించినా, శ్రమించినా, ఎవరిని సందర్శించినా, జరిగేది ఏమీలేదని దినాంతానికి గ్రహింపగలుగుతాడు. వ్యాపార విషయంగా శ్రమపడవలసి రావచ్చు.

కన్య — దినమంతా అనుకూలం. బాగా విశ్రాంతి తీస్తే కార్యసాధన గావించుకోవాలి. నిత్యావసర వస్తువులు సేకరించుకొనుటలో విమగ్నత, రాజకీయంగా మేలే.

తుల — అధికంగా శ్రమించుటవలన ఒకానొక విషయంలో మేలు చేకూడుతుంది. "శని" పూజ అవశ్యం అవరించాలని గ్రహింపాలి. వ్యాపారంలో బహు జాగరూకత అవసరం.

వృశ్చికం — రాజకీయవాదులకు అనుకూలదినంగాదు. యత్న కార్యనిద్ధి. సత్కాలక్షేపం, అధిక వ్యయం, కుటుంబంధ చర్చలు విపలం కావటం గ్రహింపదగిన విషయం. కొందరికి వాహన ప్రమాదం.

ధనుస్సు — రాజకీయంగా ఏవిధంగా మేలుకాదని గ్రహింపాలి. స్థితియంతా అంతోయింతో పెంపు చేకూడుతుంది. చరాస్తి అమ్ముకోవలసిన పరిస్థితులు కూడా ఉంటాయి.

మకరం — నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. మాతనాంశాలు గ్రహింపుట కూడ చెప్పదగిన అంశం. "పరిచితులు ఏమి సహాయపడుతారు?" అనే సంశయం తీరిపోతుంది.

కుంభం — వ్యాపారాన అనానుకూలత, యివ్వవలసిన డబ్బును గూర్చిన వత్తిడి రావటం, ఒకానొక విషయంలో మధ్యవర్తిత్వం వలన మీకే అనుకూలంగా సానుకూలం కాగలదు.

మీనం — ఎటుపోయినా, ఏమిచేసినా, ఎలా యత్నించినా ప్రయోజనం లేదని, ఒకానొక గడ్డుసమస్య విషయాన గ్రహింపగలుగుతాడు. కొందరకు పదోన్నతి. ప్రయాసకు తగినఫలితం కొందర్కకు.

-విద్వాన్ కోట సత్య రంగయ్యశాస్త్రి

నాచారంలో కాలుష్యంపై సుప్రీంకోర్టులో దావా

(ఆంధ్రపత్రిక విలేఖరి)
హైదరాబాదు, మే 3

నగరంలోని నాచారం ప్రాంతంలో పెరిగిపోతున్న పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టేందుకు సుప్రీంకోర్టుకు వెళ్ళడానికి వాతావరణ కాలుష్య నివారణ వ్యతిరేక సంఘం సన్నాహాలు చేసున్నది.

విశాఖపట్టణంలోని ఈ సంఘం అధ్యక్షుడు, ఆంధ్రా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శ్రీ టి. శివాజీరావు, సంఘం హైదరాబాద్ కాప్ అధ్యక్షుడు శ్రీ కె. పురుషోత్తమరెడ్డి ఈ విషయం విలేఖరులకు తెలిపారు.

రాష్ట్రంలో వాతావరణకాలుష్య నివారణ నిపుణుడైన శ్రీ శివాజీరావు నేడు నాచారం ప్రాంతంలో పరిశ్రమలవల్ల ఏర్పడిన కాలుష్యం గురించి పరిశీలన జరిపాడు.

లిక్కర్స్ ఇండియా, లక్ష్మీస్టార్చ్ ఫ్యాక్టరీల వల్ల ఆ ప్రాంతంలో బాగా కాలుష్యం ఏర్పడుతున్నదని ఆయన అన్నాడు. ఈ ప్రాంతంలో కాలుష్యాన్ని నివారించడానికి ఫ్యాక్టరీలు విడిచే కాలుష్యాన్ని పైపుద్వారా తీసుకొని పెల్లి మూసీలో కలపడం గురించి పరిశీలించాలని ఆయన కోరాడు. నగరం లోని ఆలోక్ నగర్ విస్తీర్ణాన్ని తగ్గించి బానెలైట్ చేయాలని హుసేన్‌సాగర్ పరిసరాలు కూడా కాలుష్యంనుంచి కాపాడాలని ఉందని ఆయన చెప్పారు.

ప్రభుత్వానికి చిత్తశుద్ధి అవసరం

పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టేందుకు కాలుష్య నివారణ బోర్డుకు తగిన అధికారాలు లేవనే వాదనలో విజ్ఞం లేదని తెలిపాడు. విజ్ఞానికి బోర్డుకు సమర్థవంతమయిన అధికారాలున్నాయని మిగతా లైసెన్సులకు అనుమతిని తీసుకోవటానికి ప్రభుత్వంమీద ఒత్తిడి తెచ్చి సాధించుకుంటున్నారని వివరించాడు.

30క్షణాలకాలాన్న ప్రాంతానికి ఒక కిలోమీటర్లలోపున కాని పరిసరాలు వన్య మృగాల అభయారణ్యాలు దారిత్రక కట్టడాలు సమీపంలో కాని పరిశ్రమలు ఏర్పాటు చేయకూడదని బోర్డులో స్పష్టంగా మార్గదర్శక సూత్రాలు న్నాయి అయితే ప్రధాని అధ్యక్షతన గల ఈబోర్డు నిబంధనలను మార్గదర్శక సూత్రాలను సంబంధించిన మంత్రిత్వశాఖలే ఉల్లంఘించడం విచారకరమని అన్నాడు.

కాలుష్య నివారణ బోర్డులో పక్షపాలియామకంలో అనుసరిస్తున్న పద్ధతి సవ్యంగాలేదని కాలుష్యం వ్యాప్తితో సంబంధం ఉండేవారినే ప్రభుత్వం బోర్డులో సభ్యులుగా నియమిస్తున్నదని ఆయన విమర్శించాడు.

ఆఫ్ఘన్ తిరుగుబాటు దారుల హతం

మాస్కో, మే 3

పాకిస్తాన్ సరిహద్దులోని అఫ్ఘానిస్తాన్ తిరుగుబాటు స్థావరంలో గతవారంలో జరిగిన కొట్లాటలో 2వేలమంది ఆఫ్ఘన్ తిరుగుబాటుదార్లు మగ్గుడు యూనిట్ దేశస్థులు తమిపోయారని రష్యా వార్తాసంస్థ ప్రకటించింది, మరో 4వేలమందికిగాయాలు తగిలాయని ఆ వార్తాసంస్థ పేర్కొంది. తిరుగుబాటుదార్ల స్థావరం పూర్తిగా ధ్వంసం అయినట్లు తెలిసింది, కాని రష్యాకు కలిగిన నష్టాన్ని తెలపలేదు.

అయితే తిరుగుబాటుదారుల కథనం ప్రకారం వారు ఆ స్థావరం నుంచి ఉపసంహరించుకొన్నట్లు 125మంది తమ వారు మరణించినట్లు 220మందికి గాయాలు తగిలినట్లు చెప్పారు.

ఇరువర్గాలవారికి బాగా నష్టం జరిగినట్లు అమెరికా భోగట్టా

శాంతిస్థాపన కృషి కొనసాగించండి: అరుదేశాల నాయకులకు గోర్బచేవ్ విజ్ఞప్తి

మాస్కో, మే 3

అణ్వస్త్రరహిత ప్రపంచ నిర్మాణానికి శాంతి స్థాపనకు కృషిని కొనసాగించాలని రష్యా నాయకుడు శ్రీ మైఖేల్ గోర్బచేవ్ ఆరు ప్రపంచ దేశాల నాయకులను కోరారు.

భారత ప్రధాని శ్రీ రాజీవ్, అయన అయిదుగురు పరిశీలకులు ఏప్రిల్ 26న పంపిన శాంతి సందేశానికి సమాధానమిస్తూ శ్రీ గోర్బచేవ్ "సమావేశస్థాయిలో భద్రతా ఆధారంగా యీ విషయంలో పాలపరంతమైన చర్యలు తీసుకోవటానికి రష్యా సిద్ధంగా వున్నట్లు తెలిపాడు.

భారత్, అర్జెంటీనా, మెక్సికో, టాంజానియా, స్వీడన్, గ్రీస్ దేశాల నేతలు అణ్వస్త్ర పరీక్షలను నిలుపు చేయాలని ఏప్రిల్ 8న అగ్రరాజ్యాల రెంటికీ విజ్ఞప్తి చేశారు. అయితే వారు యీ మేరకు లేఖను పంపిన రెండవరోజునే అమెరికా నెవడాలో అణుపరీక్ష నిర్వహించింది. దానితో రష్యా ఏకపక్షంగా అమలు జరుపుతున్న పరీక్షల నిలుపుదలను రద్దు చేసింది. రష్యా నిలుపుదలనుండి విరమించిన తరువాత అమెరికా మరొక పరీక్ష నిర్వహించింది శ్రీ గోర్బచేవ్ అన్నాడు. అయితే తాను పరీక్షల నిలుపుదలను కొనసాగిస్తేనే పరీక్ష నిర్వహించలేదని అంతేకాక తాను ఆ విషయంలో తొందరపడటం లేదని శ్రీ గోర్బచేవ్ తెలిపాడు.

అణ్వస్త్ర పరీక్షల నిరమణ ఒప్పందాన్ని పాటించడంకోసం అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్‌తో శిఖరాగ్ర సమావేశం జరపటానికి తాను సంసిద్ధంగా వున్నట్లు ఆయన పునరుద్ఘాటించాడు.

"అణ్వస్త్రరహిత ప్రపంచ రూపకల్పనలో అణుపరీక్షల నిరమణ నిషేధం అతి ముఖ్యమని రష్యా భావిస్తోంది మానవుడు అణుయుగర్తంలో పడిపోకుండా చూడటం ముఖ్యం. ఇది ప్రతిఒక్కరి బాధ్యత" అని శ్రీ గోర్బచేవ్ అన్నాడు. అయితే తిరిగి పరీక్షల ఏకపక్ష నిరమణ చేపట్టాలని ప్రధాని శ్రీ పసాంద్రుయోలను శ్రీ గోర్బచేవ్ కోరాడు.

ఈ లేఖను శ్రీ గోర్బచేవ్ భారత ప్రధాని శ్రీ రాజీవ్, అర్జెంటీనా అధ్యక్షుడు శ్రీ రాల్‌ఆల్ఫాన్సిన్, మెక్సికో అధ్యక్షుడు శ్రీ మాడ్రెడ్, టాంజానియా నేతశ్రీ నైరేరి, స్వీడన్ ప్రధాని శ్రీ కార్ల్ బిల్డ్, గ్రీస్ ప్రధాని శ్రీ పపాండ్రియోలకు శ్రీ గోర్బచేవ్ పంపారు.

ట్రాక్టర్ ప్రమాదంలో ఏడుగురి మృతి

కడప, మే 3

జమ్మలమడుగు, ముద్దనూరుల మధ్య మంగళవారంరాత్రి సంభవించిన ట్రాక్టరు ప్రమాదంలో ఏడుగురు మరణించారు.

ట్రాక్టరు ట్రెయిలర్‌లో ప్రయాణిస్తున్న పెళ్ళిబృందం ముద్దనూరు వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఐదుగురు అక్కడికక్కడే మరణించగా, గాయాలతో అస్పత్రికి చేర్చిన 30మందిలో, ఇద్దరు అస్పత్రిలో మరణించారు.

శ్రీలంక పత్రికచే వాస్తవాల సక్రీకరణ

కొలంబో, మే 3

శ్రీలంకకు చెందిన తీవ్రవాద, తమిళ వేర్పాటు వాదులకు భారత దేశంలో ప్రజాభిప్రాయం అనుకూలంగా ఉన్నదన్నట్లు వారిని దేశం విడిచి వెళ్ళ వలసిందిగా కోరుతున్నామని భారత మంత్రి శ్రీ పి. చిదంబరం చెప్పినట్లుగా ఇక్కడ ఒక వార్తా పత్రిక ప్రచురించిన విషయాలను శ్రీలంక పర్యటిస్తున్న భారత బృందం ఖండించింది.

శ్రీలంక పర్యటనకు నాయకుడు శ్రీ అనుబందాడు నాయకేకు శ్రీ చిదంబరం ఈ విషయాలను చెప్పినట్లు స్థానిక దినపత్రిక "ది ఐలాండ్" ప్రచురించింది.

ఈ వార్త అంతా శుద్ధ అబద్ధమని, వారిద్దరి మధ్య అధ్యయనం జరిగిన సంభాషణ పొల్లు పొకుండా తమవద్ద భద్రంగా వుందని ఈ బృందం తెలియ చేసింది.

మున్సిపాలిటీలపట్ల ప్రభుత్వ వైఖరిపై విమర్శ

వరంగల్, మే 3

స్థానిక సంస్థలపట్ల ఎన్టీఆర్ ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందని కౌన్సిలర్, బి.జె.పి. జిల్లా కార్యదర్శి శ్రీ కె. నారాయణస్వామి విమర్శించాడు.

అయన విడుదల చేసిన ప్రకటనలో స్వంత విడులతో మున్సిపాలిటీల ప్రజాసేవచేయడంతప్పన్నా ప్రభుత్వం అడ్డుతగులు తోందని మాటిమాటికి టెలిగ్రాంద్వారా నియామకాలను, నిర్మాణ కార్యక్రమాలను నిలుపు చేస్తోందని విమర్శించాడు.

1985-86లో మున్సిపల్ కౌన్సిలుడు, 80 లక్షల వసులు అమోదించి సవంబరులో కొండర్లు పిలిచిందని, అవి తుది దశకు చేరుకునే సమయంలో పురపాలక డైరెక్టరు ఒక టెలిగ్రాంద్వారా వసులు మంజూరు చేయరాదని ఆదేశించారని ఆయన వివరించాడు.

అధ్యక్షుడు, సభ్యులు ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులుచేసినా పలికంలేకపోయిందని సభ్యులను ప్రజల దృష్టిలో చులకన చేయటమే వ్యతిరేక ఉద్దేశమని శ్రీ నారాయణస్వామి ఆరోపించాడు.

కేంద్ర విడులతో మరికి వాడలో పరిసరాల అభివృద్ధి పథకం అమలు జరుగుతుంటే రాష్ట్రప్రభుత్వం నిధి వేసింది. తత్ఫలితంగా దోమీమాట్లు పిట పర ఫరా పనులు, యితర అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని ఆయన నిరసన తెలిపాడు.

మరికివాడలను దృష్టిలో పెంచుకుని 133 మంది ప్రజారోగ్య కార్యకర్తల నియామకానికి కౌన్సిలు అమోదం తెలపగా, ఆ ప్రతిపాదనను డైరెక్టరు యింతవరకూ పరిశీలించలేదని ఆయన ఆరోపించాడు.

ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను నిలిపివేయాలని అభివృద్ధిపనులకు ఆటంకం కల్పించవద్దని శ్రీ నారాయణస్వామి ముఖ్యమంత్రికి, పురపాలకశాఖ మంత్రికి, పురపాలకశాఖ డైరెక్టరుకు విజ్ఞప్తి చేశాడు. (ని)

బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలు

హైదరాబాద్, మే 3

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి ఆరాధన బ్రహ్మోత్సవాలు కాచిగూడలోని అనందాశ్రమంలో ఈనెల 16 నుండి 19వ తేదీవరకు జరుగుతాయి. భక్తిజ్ఞాన వైరాగ్య సంబంధమైన ఉపన్యాసాలు, కాండ్రాన పారాయణ ఉంటాయి.

752 మంది బి.జె.పి. కార్యకర్తల అరెస్టు

వరంగల్, మే 3

వరంగల్ కలెక్టరు కార్యాలయం ఎదుట ఈనెల 2వ తేదీన పికెటింగ్ జరిపిన 2000 మంది బి.జె.పి. కార్యకర్తలలో 752 మందిని పోలీసులు నిర్బంధించారు.

తరువాత వీరిని వ్యక్తిగత హామీపై విడుదల చేశారు. తరువు విచారణలో రాష్ట్రప్రభుత్వం విఫలమైనందుకు, నీటి తీరువా పెంచినందుకు నిరసనగా బి.జె.పి. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు యీ పికెటింగ్ జరిగింది, వీరు ఉదయం ఊరేగింపు నిర్వహించారు.

మంత్రాలయం గుడిసెవాసుల గోడు

ఆదోని, మే 3

మంత్రాలయంలోని శ్రీరామచంద్ర నగరులో భాలీస్థలాలలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజలను ఖాళీ చేయమని తెలుగుదేశం నాయకులు, మండల అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, గుడిసెవాసుల గోడు వినేనాథుడు లేడని మంత్రాలయం వాల్మీకి సేవా సమితి అధ్యక్షులు శ్రీ యం. భీమయ్య కార్యదర్శి శ్రీ బి. రామప్పలు ఆరోపించారు.

మరుసడు 22 మంది పేదవారికి పట్టాలు ఇప్పిస్తామని ఒక్కొక్కరివద్ద రు. 320 స్థానిక తెలుగుదేశం అధ్యక్షుడు వసూలు చేశారని వారు ఆరోపించారు. దాదాపు 3 సంవత్సరాలనుంచి వున్న గుడిసెలను స్థానిక అధికారుల అండదండలతో ఖాళీ చేయించినట్లు ఆ ప్లాట్లను తెలుగుదేశం అధ్యక్షునకు లోగడ పట్టాలిచ్చి స్వాధీనం చేసినట్లు వారు తెలిపారు.

ఆ స్థలంలో అయన ఇల్లు కట్టుకుంటున్నారని దీనిపై తగువిచారణ జరిపి పేద వారికి ప్రభుత్వం న్యాయం చేకూర్చాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఇదే విధంగా గ్రామ తలారులకుకూడ లోగడ పట్టాలు మంజూరు అయినట్లు తెలిసింది. సుమారు 8 సంవత్సరాల క్రితం గ్రామ సర్పంచు, గ్రామసౌకర్యాల అవతరణజరిపారని దానిపై విచారణ చేయాలని వారు కోరారు. విచారణ జరుగకముందే స్థానిక అధికారులు పట్టాలు మంజూరు చేశారని తెలిసింది. (కం)

తెలుగు విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులు

హైదరాబాదు, మే 3

తెలుగు విశ్వవిద్యాలయం సిండికేటు సభ్యులుగా వ్యా య మూ ర్తి శ్రీ కె. పున్నయ్య (శ్రీకాకుళం), ప్రొఫెసర్ బియదురాజు రామరాజు (హైదరాబాదు), శ్రీ జి. నారాయణచెట్టి (అనంతపురం) నియమించింది. వీరు ఈ పదవిలో ఒక ఏడాది కొనసాగుతారు.

పేశాఖ, విజయవాడలలో ఈ ఏడాదే టి. వి. ట్రాన్స్‌మిటర్ల నిర్మాణం

(ఆంధ్రపత్రిక విలేఖరి)
న్యూఢిల్లీ, మే 3:

కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నంలో విజయవాడలలో హై పవర్ టి. వి. ట్రాన్స్‌మిటర్లను ఏర్పాటు చేయదలచింది.

రాజ్యసభలో శ్రీ టి. చంద్రశేఖర్‌రెడ్డికి సమాధాన మిస్తూ సమాచార ప్రసార శాఖ మంత్రి శ్రీ వి.ఎన్.గాడ్గిల్ పైవిషయాన్ని తెలిపాడు.

ప్రస్తుతము విశాఖపట్నంలోవున్న 'లోపవర్' (100 వా) ట్రాన్స్‌మిటర్ స్థానే హై పవర్ (10 కి. వా) ట్రాన్స్‌మిటర్‌ను ఏర్పాటు చేయదలచామని ప్రస్తుతము విజయవాడలోవున్న హై పవర్ టి. వి. ట్రాన్స్‌మిటరు శక్తిని పెంచదలచామని మంత్రి తెలిపాడు. విజయవాడ టి. వి. ట్రాన్స్‌మిటర్ ప్రస్తుతం ఒక కి. వా. శక్తితో పని చేస్తున్నదని, టవర్ నిర్మాణం పూర్తయిన తరువాత 10 కి. వా. శక్తితో పని చేస్తుందని ఆయన చెప్పాడు.

1986-87 లో విశాఖ, విజయవాడలలో హై పవర్ టి. వి. ట్రాన్స్‌మిటర్ల నిర్మాణం పూర్తవుతుందని అనుకుంటున్నామని మంత్రి చెప్పాడు.

హైదరాబాద్‌లోని మెట్ట సాగు ప్రాజెక్టు డైరెక్టరేట్‌ను ఖాటీలల పూర్తి స్థాయి మెట్ట సాగు కేంద్ర పరిశోధన సంస్థగా అభివృద్ధిపరచడమైనదని వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ యోగేంద్రమక్వానా రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఆర్. సాంబశివరావుకు లిఖిత పూర్వకంగా యిచ్చిన సమాధానంలో ఈ ప్రాజెక్టును 1970 లో ప్రారంభించారని, దీని కేంద్ర కార్యాలయం హైదరాబాద్‌లో పెట్టారని, దీనికి 23 సహకార కేంద్రాలు వున్నాయని శ్రీ మక్వానా తెలిపాడు.

ఈ ప్రాజెక్టు పథకానికి 4 డివిజన్లు, హైదరాబాద్‌లో 2 పరిశోధన క్షేత్రాలు వున్నాయని మంత్రి వివరించాడు. 7వ పంచవర్షప్రణాళికలో రు. 388.70 లక్షలు పంచవర్షప్రణాళికలో కేటాయింపు, రు. 140 లక్షలు పథకానికి కేటాయించినట్లు మంత్రి చెప్పాడు.

లోక్‌పతి ఎత్తులకు వీరబహదూర్‌పై ఎత్తు

(ఆంధ్రపత్రిక విలేఖరి)
న్యూఢిల్లీ, మే 3:

కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధి పార్టీలో ప్రక్షాళనం కాపాడే ఉద్దేశంతో అసమ్మతి వర్గం నాయకుడు శ్రీ లోక్‌పతి త్రిపాఠి తీసుకున్న అనంతరం తలెత్తిన పరిణామాలు కొత్తమలుపును చేరుకుంటున్నట్లు కనబడుతున్నది.

ఇటువంటి చర్యలు తీసుకునే ధోరణిని మెత్తబరచడానికి కృషి జరుగుతున్నది.

కాంగ్రెస్ (ఐ) కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి కుమారుడు యు. పి. ప్రభుత్వంలో సీనియర్ మంత్రి అయిన శ్రీ లోకపతి త్రిపాఠి నిందు సమావేశాలను ఏర్పాటు చేస్తున్నాడు. ఈ విందులకు పార్టీ ఎం.పీలను ఆహ్వానించి చర్చలు జరుపుతాడు.

ఈ విందు రాజకీయాలు లక్ష్యం కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ ప్రణబ్ ముఖర్జీ బహిష్కరణకు, శ్రీ ఏ.పి.శర్మ శ్రీ ప్రకాశ్ మెహరోత్రా శ్రీ శ్రీపతి మిశ్రాల పర్సెప్షన్‌కు హాజరుకానీ ఉత్తర్వులను ఉపసంహరించుకునేట్టు చేయడానికి ప్రయత్నించడం, అందుకు అనుకూల వాతావరణాన్ని సృష్టించడం అని తెలుస్తున్నది.

ఇందుకు వ్యతి చర్యలను ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వీర్‌బహదూర్ సింగ్ తీసుకోవచ్చును. అయన మే6న ఇక్కడ పార్టీ ఎం.పి. లకు విందు ఇస్తున్నాడు.

లోక్‌పతి త్రిపాఠి సాగిస్తున్న కార్యకలాపాలను కేంద్ర నాయకత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నది. శ్రీ కమలాపతి త్రిపాఠి పైకి ఏమీ మాట్లాడకుండా ఊరుకుంటున్నాడు. అయన మౌనానికి పట్టారంటే అందులో ఏదో విశేషం ఉండే ఉంటుంది.

పార్టీ నాయకత్వం గట్టిగా హెచ్చరించి ఉంటుందని అందుకే అయనలా మౌనంగా ఉంటున్నారని కొందరు భావిస్తున్నారు.

ఇదిలా ఉండగా శ్రీ ప్రణబ్ ముఖర్జీ ఇక్కడ పత్రికా గోష్ఠి పెట్టాలని అనుకున్నాడు. కాని తర్వాత అయన దానిని రద్దుచేసుకుని తన మిత్రులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌వాదుల సమావేశంలో ప్రసంగించడానికి వెళ్ళారు.

పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని అణచివేయాలని శ్రీ రాజీవ్‌గాంధి గట్టి పట్టుదలతో ఉన్నాడు. పార్టీ సభ్యులు పార్టీ సమావేశాలలో తమ విభేదాలను పరిష్కరించుకోకుండా పత్రికా గోష్ఠులను

రాజీవ్‌గాంధి మైనపు బొమ్మ

చిత్రంలో కనిపించేది ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి కాదు. లండన్‌లోని మదాం టూసాడ్ మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచిన అయన మైనపు బొమ్మ. ఎదురుగా ఉన్నది భారత హైకమీషనర్ డాక్టర్ అలెగ్జాండర్.

అమెరికా అమ్ములపొదిలో కొత్తరకం క్షిపణి

వాషింగ్టన్, మే 2:

పసిమ పరిధిలోని గగన లక్ష్యాలను విచ్ఛేదం చేయగల ఒక కొత్తరకం క్షిపణిని అమెరికా విజయవంతంగా పరీక్షించింది.

ఈ క్షిపణికి అమర్చిన ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌వల్ల దీని ప్రయోగించేవాడు తాను చేదించుకున్న లక్ష్యాన్ని క్షిపణి పక్కాలు ఏర్పాటు చేసుకోక ఒక పెరిస్కోప్ తెరపై స్పష్టంగా చూడటానికి వీలవుతుంది.

అనిధంగా లక్ష్యాన్నిజాగ్రత్తగా పరిశీలించిన పిమ్మట గంటకు 360 కి. మీ. వేగంతో పోయే ఈ క్షిపణి ప్రయోగించి లక్ష్యాన్ని నాశనం చేయవచ్చు.

ఎది కిలోమీటర్ల పరిధిలో ఎగిరే హెలికాప్టర్లు ఇతర చిన్నసైజు విమానాలవంటి వాటిని ఈ క్షిపణులతో సులభంగా విచ్ఛిన్నం చేయవచ్చునని పెంటగన్ ప్రతినిధి బాబ్ సిమ్స్ చెప్పారు.

శ్రీలంక తమిళుల సమస్య పరిష్కారావకాశాలు

కొలంబో, మే 3:

భారత ప్రతినిధివర్గం. శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జయవర్ధనే మధ్య శనివారం రాత్రి కొనసాగిన చర్చలు ఆ దేశంలోని తమిళుల సమస్య సంక్షోభ పరిష్కారానికి దారి సుగమం చేయగలదని భావిస్తున్నాడు. భారత ప్రతినిధివర్గం చర్చలు ముగించుకుని ఆదివారం స్వదేశానికి తిరిగి వచ్చేలోగా సంక్షోభ పరిష్కార ప్రకటనకు అవకాశం వున్నట్లు తెలుస్తోంది.

అర్జున్‌సింగ్‌కు హైకమాండ్ పిలుపు

గౌహతి, మే 3

పార్టీ అధిష్ఠానవర్గం నుండి అత్యవసర సందేశం రావడంతో ఏ.బి.సి.సి (ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ అర్జున్‌సింగ్ యిక్కడి కార్యక్రమాలను రద్దుచేసుకుని ఢిల్లీ వెళ్ళిపోయాడు.

సభలు-సమావేశాలు

రైలు ప్రారంభం. బోయిగూడాలో సాయంకాలం 6-45 నిముషాలకు ఆంధ్ర లలిత కళా సమితి 19వ వార్షికోత్సవం ప్రారంభకులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు. ముఖ్య అతిథి డి. మ. రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పి. కె. శ్రీనివాసన్ ఆదార్య అధ్యక్షత వహించారు. కుమారి కోటానాయుడు "మేనకా విశ్వామిత్ర" నృత్య ప్రదర్శన.

* *

సుల్తాన్‌బజార్ హనుమాన్ వ్యాయామ శాలలో సాయంకాలం 5 గం.కు గవర్నర్ సబ్ జూనియర్ చాంపియన్‌షిప్ పోటీలకు ప్రారంభోత్సవం.

కాంగ్రెసు ఎన్నికలు అగస్టు 8కి వాయిదా

(ఆంధ్రపత్రిక విలేఖరి)
న్యూఢిల్లీ, మే 3:

కాంగ్రెసు పార్టీలోని "లోగన్ పథకాలను" దృష్టిలో వుంచుకుని, అటువంటివారు ఎన్నికలలో పాల్గొనకుండా వుండేందుకుగాను పార్టీ వ్యవస్థాగత ఎన్నికలను తిరిగి వాయిదా వేశారు.

జిల్లా పరిశీలక సంఘాల ఎదుట అభ్యంతరాలను దాఖలు చేయటానికి ఎక్కువ వ్యవధిని యిస్తూ జూలై 29 నాటికి జరగవలసిన ఎన్నికలను ఆగస్టు 8 వ తేదీకి వాయిదా వేశారు. సకిరీ పథకాలను ఏరి వేయటానికే యీ చర్య తీసుకున్నారని భావిస్తున్నారు.

ఈ కార్యక్రమాలన్నీ ఏప్రిల్ 27 నాటికే జరుగవలసి వుంది. కాని జూన్ 5 వరకూ పొడిగించారు. మే 12 న అభ్యంతరాలు దాఖలైన నాటి నుండి జూన్ 5 వరకు యీ కార్యక్రమం సాగుతుంది. ఎన్నిక జరిగితే తుది జరిగితే జూన్ 25 నాటికి ప్రకటితమవుతుంది.

కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక తొలుత ప్రకటించినట్లు జూలై 25న కాక ఆగస్టు 8 నాటికి పూర్తవుతుంది. అదే రోజున ఏ. ఐ. సి. సి. కార్యవర్గం, ఏ.ఐ.సి.సి. సభ్యుల ఎన్నికలు జరుగుతాయి.

గన్‌ఫౌండ్రి ప్రాంత వాసులకు వసతులు: కౌన్సిలర్ హామీ

హైదరాబాదు, మే 3:

గన్‌ఫౌండ్రి ప్రాంతం పౌర సంక్షేమ సంఘం విజ్ఞప్తిపై కవున్సిలర్ శ్రీ డి. మోహన్ ఏప్రిల్ 28న గన్‌ఫౌండ్రి ప్రాంతంలో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలను పరిశీలించాడు. అయన వెంట వున్న సంఘ సభ్యులు చాలా ఏండ్లుగా సమస్యలుగా వున్న గొట్టపువాగులు, వీధి లైట్లు, పెత్తి కుండీలు, పబ్లిక్ లెట్రిన్‌లు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు కోర్కెలను వివరించారు. సావధానంగా అంతా విన్న కవున్సిలర్ చాలాకాలంగా అపరిష్కృతంగా వున్న ఈ కోర్కెలను తీర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ యిచ్చాడు.

బారత్‌కు మరిన్ని ఎ. డి. బి. రుణాలు

మనీలా, మే 3:

భారత్‌కు మరిన్ని అభివృద్ధి రుణాలు యిచ్చే విషయాన్ని ఆసియా అభివృద్ధి బాంకు పరిశీలిస్తోంది.

బాంకు ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. పరసింహం ఈ విషయాన్ని తెలిపాడు.

బాంకు 10 కోట్ల డాలర్ల మొదటి రుణం భారత్ యిచ్చిందని, భారత్‌కు విదేశీ పెట్టుబడులను సమకూర్చడంలో మరింత చురుకైన పాత్రను నిర్వహించగలదని బాంకు ఆశిస్తున్నదని ఆయన అన్నాడు.

భారత్ విజ్ఞప్తిపై మరిన్ని రుణాలు యిచ్చేదృష్ట్యా వివిధ అభివృద్ధి రంగాలను బాంకు పరిశీలిస్తున్నదా, అంటే బాంకు రవ ద్రవ్య వనరుల పరిస్థితిని, యితర పథకాల అవసరాలని దృష్టిలో పెట్టుకోవలసివుందని శ్రీ పరసింహం అన్నాడు.

భారత్ బాంకు ఈ బాంకుకు 20 కోట్ల డాలర్లకుపైగా తన వంతుగా యిచ్చిందన్నాడు.

తుల్జా భవానికి రాజీవ్ అర్చనలు

తుల్జాపూర్, మే 3:

ప్రధాని శ్రీ రాజీవ్, ఆయన భార్య శ్రీమతి సోనియాగాంధీ శ్రీ తుల్జాభవాని దేవాలయాన్ని సందర్శించి పూజలు జరిపారు.

సంప్రదాయక అహ్వాన మర్యాదలను అనుసరించి ప్రధానాన్నుకుడు ప్రధానికి కాలువా, తలపాగా, శ్రీమతి సోనియా గాంధీకి చీర బహూకరించాడు.

ప్రధాని ఇక్కడికు షోలాపూర్‌నుండి హెలికాప్టర్‌లో వచ్చారు. ఆలయ నిర్వాహకులు తుల్జాభవాని కీవాలికి బంగారం అందిస్తున్న చిత్రం గల రజత ఎలకాన్ని అందించారు. ఆలయాధికారులు గతంలో శ్రీమతి ఇందిర ఆలయాన్ని దర్శించిన దాయా చిత్రాన్ని ప్రధానికి బహూకరించారు. ప్రధాని సందర్శన సందర్భంగా భద్రతకి "మహాలంకార పూజ" నిర్వహించారు.

శ్రీ రాజీవ్ దంపతులతో బాటు ముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. చవాన్, రెవెన్యూ మంత్రి శ్రీ శంకరరావు దేశ్‌ముఖ్, ఎం. ఎ. ఎస్.ఐ. అధ్యక్షులు శ్రీపతి ప్రభాకరరావు, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ బాబల్ కిషోర్ శర్మ వున్నారు. ప్రధానికి సంప్రదాయక డంకావాద్యాలతో స్వాగతం లభించింది.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ బర్నాలా, ఆర్థిక మంత్రి శ్రీ బల్వంత్ సింగుతో శుక్రవారం నాడు స్వర్ణాలయానికి వెళ్ళిన దృశ్యం.

పంజాబ్‌లో మరో ఐదుగురి కాల్చివేత

చండీగఢ్, మే 3

పంజాబులోని నాలుగు వేర్వేరు ప్రాంతాలలో తీవ్రవాదులు జరిగిన కాల్పులలో ఐదుగురు తమిపోగా ఒకరు గాయపడ్డారు. మోగా సమీపంలో ఒక స్కూటర్‌ను అపహరించడంతోపాటు రెండు దుకాణాలను తగులబెట్టే ప్రయత్నం చేశారు. పోలీసులు జలంధర్, ఫరీద్‌కోట్ జిల్లాలో ఐదుగురు తీవ్రవాదులను అరెస్టు చేశారు.

గుర్దాస్‌పూర్ జిల్లా పతేగర్ చురియన్ ప్రాంతంలో శనివారం సాయంత్రం తీవ్రవాదుల కాల్పులలో ఒకడు మరణించగా పంజాబు పోలీసు రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ గాయపడ్డాడు. ఫరీద్‌కోట్ మోగా పద్దివిజనులో ఒకరిని కాల్చిచంపారు.

గురుదాస్ పూర్ జిల్లా. దేరాబాబా నానక్ రంగంలోని మెహ్నా వాక్‌లో యిద్దరిని తుపాకులతో కాల్చి చంపారు. అమృతసర్ జిల్లా, తరన్ తరన్‌లో గుర్తు తెలియని కొందరు మరొకరిని చంపారు.

అంతరంగిక వ్యవహారం

పంజాబ్ మంత్రులు శ్రీ అమరీందర్ సింగ్ శ్రీ సుఖ్‌జిందర్ సింగ్ల రాజీనామాలు అధికార పక్షమైన అకాలీదళ్ అంతరంగిక వ్యవహారమని పంజాబు కాంగ్రెసు (ఐ) శాసనసభ పక్షం నాయకులు శ్రీ మతి గుర్చిందర్ కౌర్‌దార్ అన్నారు. తమ పార్టీ ఈ పరిణామాలన్నిటిని గమనిస్తోందన్నారు. పెరరిజాన్ని అంతమొందించడంలో తమపార్టీ శ్రీ బర్నాలాకు అండగా నిలుస్తుం దన్నారు.

స్వర్ణ దేవాలయంలో భక్తుల రద్దీ

అమృతసర్, మే 3

స్వర్ణదేవాలయంలో పవిత్ర స్నానాలు చేసేందుకు శుక్రవారం రెండవ రోజున వేలాది భక్తులు వచ్చారు. స్వర్ణాలయం నుండి పెరరిస్టులను ఏరివేసేందుకు జరిపిన దాడి తరువాత భక్తుల రద్దీ యిదివరకెన్నడూ లేదు. స్వర్ణాలయ సముదాయం నుండి భద్రతాదళాలు ఉపసంహరించుకోబడినవి. అయితే మప్తీతో పోలీసులు కిటకిటలాడి వుండాయి.

స్వర్ణదేవాలయంలో నిన్నటినుండి విరాళాలు పెరిగిపోతున్నాయి, గత కొద్ది నెలలుగా ఈ విరాళాలు బాగా తగ్గిపోయాయి.

స్వర్ణాలయంలో యథావిధిగా పూజాది కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రెండు రోజులుగా మూతపడిన ఎస్.జి.పి.సి. ఆలయ కార్యాలయాలు తిరిగి పనిచేస్తున్నాయి.

ముఖ్యమంత్రి శ్

ఎ.పి.ఐ.డి.సి. రజతోత్సవాలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రావణ్‌కుమార్‌కు మెమెంటోను అందచేస్తున్న ఎ.పి.ఐ.డి.సి. వైస్-ఛైర్మన్ డా. పి. ఎల్. సంజీవరెడ్డి. ముఖ్యమంత్రి సహాయ నిధికి రు. 25 లక్షల చెక్కును ముఖ్యమంత్రికి అందచేస్తున్న ఎ. పి. ఐ. డి. సి. ఛైర్మన్ శ్రీ ఎమ్. ఆర్. పాయి. ఎ.పి.ఐ.డి.సి. రజతోత్సవాల సందర్భంగా వెలువరించిన ప్రత్యేక బ్రోచర్‌ను ఉప రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌కు రవీంద్ర భారతిలో జరిగిన ఉత్సవంలో అందచేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రామారావు.

బంగ్లాదేశ్‌లో ఎన్నికల వ్యతిరేక కార్యక్రమాల నిషేధం

ఢాకా, మే 3:

ఎన్నికలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు, గృహదహనాలు చెలరేగడంతో బంగ్లాదేశ్ సైనిక ప్రభుత్వం అన్నిరకాల ఎన్నికల వ్యతిరేక కార్యకలాపాలను నిషేధించింది.

బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీ నాయకురాలు బేగం ఖలీదాజియా మే 7న జరుగనున్న ఎన్నికలను బహిష్కరించాలని బహిరంగసభలో పిలుపునిచ్చిన తరువాత యీ నిషేధాజ్ఞలు జారీచేశారు.

పన్నెండు తరువాత కొందరు ఎన్నికల వ్యతిరేకులు వివిధ పార్టీలకు చెందిన ఎన్నికల కార్యాలయాలను దగ్ధంచేశారు. ప్రదర్శకులను చెదరగొట్టటానికి పోలీసులు లాఠీచార్జి జరిపి, 13రౌండ్ల బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. 17 మంది విడుదులోనికి తీసుకున్నారు.

దేశంలోయట తయారైనా నమూనాగా ఎన్నికలను అభివర్ణిస్తూ బి.ఎన్.పి. నాయకత్వంలోని ఏడు పార్టీల కూటమి ఎన్నికలను బహిష్కరిస్తోంది.

భారత్ పర్యటనకు ఆస్ట్రేలియా క్రికెట్‌జట్టు

మెల్‌బోర్న్ మే 3

వచ్చే సెప్టెంబరులో భారతదేశం పర్యటించనున్న ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో ఇద్దరు కొత్త ఆటగాళ్ళను చేర్చారు. వారు గ్రెగ్‌డయర్, మైక్ వెలెటా.

ఆస్ట్రేలియా జట్టు సభ్యులు: అలన్ బార్డర్ (కెప్టెన్), డేవిడ్ బూన్ (వైస్ కెప్టెన్), రిచర్డ్సన్, సైమన్ డేవిస్, గ్రెగ్‌డయర్, డవేగిల్బర్ట్, డేన్‌హోస్స్, గ్రెగ్‌మెక్ డెర్మాట్, జాఫ్‌మార్ష్, గ్రెగ్ మాథ్యూస్, బ్రూస్‌రెయిడ్, గ్రిగ్‌రిచీ, మైక్ వెలెట్టా, స్టేన్‌వా, టిమ్ జోహ్నర్.

టివి కార్యక్రమాలు

9-30 శరత్‌సంజి గుర్నాని 9-45 యోగ అవుర్ స్వాస్థ్య 10.00 కార్టూన్ చిత్రం 10.25 ఎక్‌దోతీన్‌చార్ 10-50 సీక్రెట్స్ ఆఫ్ ది సీ, 11-40 వంకాసీసం శాంతక్ 12-05 రజని 12-35 చోటీబీడి బాతేన్ 1-00 ఖజానా 1-30 కహాగయే వోలోగ్ 2-00 ప్రాంతీయ భాషా చలనచిత్రం 4-00 క్రీడాప్రసంగం 5-00 అజాద్‌కి కహాని 5-15 విక్రమ్ అవుర్ బేతాల్.

సా. 6.30 హిందీ చలన చిత్రం

"ఆఘాత్"

కా. ఓంపురి, గోపి, దీపాషాహి.

7-30 వార్తలు 7-45 చలన చిత్రం తరువాయి భాగం.

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్ 9-00 స్పాన్సర్డ్ ప్రోగ్రాం 9-30 ఆంగ్లంలో వార్తలు 10-00 పోకస్ కరెంట్ ఎఫైర్స్ 10-30 స్పాన్సర్డ్ ప్రోగ్రాం 10-55 పంజాబు కళల కార్యక్రమం 11-15 శాస్త్రీయ సంగీతం 11-30 ముఖ్య వార్తలు.

నల్లగొండజిల్లాలో మంచినీటికి రు28లక్షలు

నల్లగొండ, మే 3

నల్లగొండజిల్లాలో మంచినీటి ఎద్దడి సమస్యను తీర్చటానికి జిల్లా ప్రణాళికా సంఘం రు 28 లక్షలు మంజూరు చేసింది.

ఈ సమావేశానికి రవాణామంత్రి శ్రీ జానారెడ్డి అధ్యక్షత వహించారు. కరువు పీడిత ప్రాంతాలైన తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాలలోను 27 గొట్టపు బావులు వొస్తాయి. పరిశీలిత ప్రాంతంలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో 12 గొట్టపు బావులు నెలకొల్పటానికి నిర్ణయించారు.

పాడయిన గొట్టపు బావుల మరమ్మతుకు సామగ్రి నిమిత్తం పంచాయితీరాజ్ ఇంజనీర్లకు రు 2 లక్షలు అందజేస్తారు. మే 12 వ తేదీలోగా వసూలు పూర్తి చేయాలని శ్రీ జానారెడ్డి ఆదేశించారు.

గ్రామాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి చిన్నతరహా రక్షిత మంచినీటి సరఫరా పథకాలు చేపట్టవచ్చునని ఆయన సూచించారు. సామాజిక నీటి పారుదల బావులకు ప్రాధాన్యం యిస్తామని, గ్రామీణ క్రాంతిపథం కార్యక్రమం క్రింద నీటి త్రవ్వకానికి 600 దరఖాస్తులు వచ్చాయని ఆయన వెల్లడించారు.

జిల్లాలో కరువు చాలా తీవ్రంగా వున్నందున పశుగ్రాసం నిమిత్తం 10 లక్షలు మంజూరు చేయించటానికి కృషి చేస్తానని శ్రీ జానారెడ్డి హామీ ఇచ్చారు. అందుబాటులోవున్న నిధులనుండి ప్రతి సమితికి రు 50 వేలు కేటాయించారు. వ్యవసాయ రుణాలను బలవంతంగా వసూలు చేయరాదని ఆయన కేంద్ర సహకార బాంకు జనరల్ మేనేజరును ఆదేశించారు.

జిల్లాలో ప్రతి 268 మందికి ఒకటి చొప్పున మొత్తం 8400 గొట్టపు బావులున్నాయని కలెక్టర్ శ్రీ గోయెల్ తెలిపారు. దగ్గరలోని ఉత్పత్తి కేంద్రాల నుండి పశుగ్రాసాన్ని కొనుగోలు చేయాలని ఆయన పశుసంవర్ధకశాఖ అధికారులను కోరారు.

కనీసం మరొక 600 గొట్టపు బావులు మంజూరు చేయాలని నల్గొండ ఎం. ఎల్. ఎ. శ్రీ రామచంద్రారెడ్డి కోరారు. ప్రతిమండలంలోను గొట్టపు బావుల మరమ్మతుకు ఒక మెకానికును నియమించాలని, వారివద్ద విడిభాగాలు అందుబాటులో వుంచాలని ఆ లేడు ఎం. ఎల్. ఎ. శ్రీ నర్సింహులు కోరారు. (కం)

రంగారెడ్డి జిల్లాలో 300 గొట్టపు బావులు

హైదరాబాదు, మే 3:

రంగారెడ్డి జిల్లాలో 300 గొట్టపు బావుల త్రవ్వకానికి రు. 39.5 లక్షలు మంజూరు చేసినట్లు, జిల్లా ప్రణాళికా సంఘం సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర కార్మిక, ఉపాధికాశాఖ మంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి తెలిపారు.

జిల్లాలోని ప్రతి పంచాయతి సమితిలో కొత్త గొట్టపు బావుల త్రవ్వకానికి 3.5 లక్షలు ఖర్చు చేయబడతాయని, మల్కాజ్‌గిరి మున్సిపాలిటీలో రు.3 లక్షలు, కాంధూరు మున్సిపాలిటీలో రు. 1.5 లక్షతో గొట్టపు బావుల త్రవ్వకం చేపట్టబడుతుందని మంత్రి తెలిపారు.

గ్రామీణ క్రాంతి పథం కార్యక్రమాలను సమీక్షిస్తూ, జిల్లాలోని 21 గ్రామ పంచాయతీలలో ఒక్కొక్కటి రు. 2.7 లక్షల వ్యయంతో 21 సామూహిక మడుగుదొడ్ల నిర్మాణానికి మంజూరయినట్లు చెప్పారు.

మరో 19 గ్రామ పంచాయతీలలో రు. 15 వేల వ్యయంతో వదిమందికి, రు. 9 వేల వ్యయంతో ఆరు మందికి మడుగుదొడ్ల నిర్మాణానికికూడా తలపెట్టినట్లు చెప్పారు.

పశుసంవర్ధక కార్యక్రమాల క్రింద కట్టడ్లు, సబ్సిడీ ధరపై పశుగ్రాసం, రైతులకు విత్తనాలు, మందులు సరఫరా చేయడానికి రు. 8 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు.

రు. 50 లక్షల వ్యయంతో, జిల్లాలో 200 సామూహిక నీటిపారుదల బావుల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ప్రణాళికా సంఘం సభ్యులు తెలిపారు. జిల్లా మొత్తంమీద రు. 3 కోట్ల వ్యయంతో తెలుగు గ్రామీణ క్రాంతి పథం కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయని వారు వివరించారు.

జిల్లాలో మడుగుదొడ్లు లేని పాఠశాలలో, మడుగుదొడ్ల నిర్మాణం చేపడితే బాగుంటుందని శాసన సభ్యులు శ్రీ ఇంద్రసేనా రెడ్డి సలహా యిచ్చారు.

జనతా వస్త్రాల పంపిణీ

మల్కాజ్‌గిరి మండలంలోని ఏకలవ్య నగర్ కాలనీలో నివసించే 350 మంది గిరిజనులకు, జనతా వస్త్రాలు పంపిణీ చేసినట్లు, కాలనీ అధ్యక్షుడు శ్రీ బి. ఎల్లయ్య తెలిపారు.

కరెంటులేని కాలనీ

మల్కాజ్‌గిరి మండలంలో 350 గిరిజన గృహాలున్న ఏకలవ్య నగర్ కాలనీ నిర్మాణం జరిగి ఎనిమిదేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు కరెంటు సరఫరాలేదని, దీపాలులేని కారణంగా రాత్రిళ్లు చాలా అవస్థలు పడవలసి వస్తోందని కాలనీ అధ్యక్షుడు శ్రీ బి. ఎల్లయ్య అవేదన వ్యక్తం చేశారు.

కాలనీలో కరెంటు సౌకర్యంతోపాటు, డ్రైనేజి, రోడ్లు, మడుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలుకూడా లేవని, తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

రాజేంద్రనగర్ సమితికి రు. 6.14 లక్షలు మంజూరు

రాజేంద్రనగర్ సమితిలో క్రూషియల్ బాలెన్స్ కార్యక్రమాల క్రింద చేపట్టబడిన పనులు పూర్తి చేయడానికి జిల్లా ప్రణాళికా సంఘం రు.6.14 లక్షలు మంజూరు చేసినట్లు సమితి వికాసాధికారి శ్రీ చంద్రశేఖర్ తెలిపారు.

మంజూరైన నిధులు 38 పనులు పూర్తిచేయడానికి వినియోగించబడ్డాయని, చేపట్టిన నిర్మాణ కార్యక్రమాలు, వివిధ అభివృద్ధి దశల్లోవున్న పనులు పూర్తి చేయడానికి రు. 73 వేలు అదనంగా ఖర్చుకాగలదని చెపుతూ, నిధుల మంజూరికోసం ప్రణాళికా సంఘాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.

పశు సంవర్ధక కేంద్రాలు

రంగారెడ్డి జిల్లాలోని బాలానగర్, నవాబుపేట, కీసర, పెరిలింగంపల్లి, కుతుబుల్లాపూర్ గ్రామాలలో ఐదు పశు సమగ్ర పశుసంవర్ధక కేంద్రాల స్థాపనకు ప్రభుత్వం అనుమతి యిచ్చిందని జిల్లా పరిషత్ చైర్మెన్ శ్రీ డి. హనుమంతరావు తెలిపారు.

జిల్లాలోని పది మండల కేంద్రాలలో ప్రస్తుతం పనిచేస్తున్న గ్రామీణ పశు సంవర్ధక శాఖలను, సమగ్ర పశుసంవర్ధక కేంద్రాలుగా స్థాయిని పెంచినట్లు ఆయన తెలిపారు.

అనావృష్టి ప్రాంతాలలోని పశువుల పోషణకు, పశుగ్రాసంతోపాటు, రు. 75 వేల ఖరీదుగల మందులను 10 వందాయతీ సమితులలో పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

భూసార పరిశోధన

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం సమితి గ్రామాలలో వారం రోజులపాటు స్థిర కేంద్రాలద్వారా భూసార పరిశోధనా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ లక్ష్మారెడ్డి తెలిపారు.

737 చోట్ల మట్టిని పరీక్షించి, వివరాలను రైతులకు తెలియచేసి, పంట దిగుబడి పెంచడంకోసం వారు వాడవలసిన రసాయనిక ఎరువుల వివరాలను, హెక్టు దిగుబడినిచ్చే పంటల వివరాలను తెలిపామని ఆయన చెప్పారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను, ఎరువుల వాడకాన్ని తెలియచేసే చలన చిత్రాల ప్రదర్శనలుకూడా జరిపినట్లు ఆయన తెలిపారు.

పన్నుల వసూళ్ళలో కుకట్‌పల్లి సానం

రంగారెడ్డిజిల్లాలోని కుకట్‌పల్లి గ్రామ పంచాయతి 85 లో రు. 1,78,257లు పన్ను వసూలుచేసి జిల్లాలో పన్ను వసూళ్ళలో ప్రథమ స్థానంలో వుందని పంచాయతి ఆఫీసరు శ్రీ పాండు తెలిపారు.

రు. 113555 పన్ను వసూళ్ళలో రామంతపూర్ గ్రామపంచాయతి రెండవ స్థానంలోను, రు. 111444 పన్ను వసూళ్ళలో పంజాబాద్ గ్రామపంచాయతి మూడవ స్థానంలో ఉన్నాయని తెలిపారు.

నూరు శాతం పన్ను వసూలుచేసిన యితర పంచాయతీలు బద్వేలు, కర్మన్‌ఘాట్, వనస్థలీపురం, యాదవ్‌బాలారం ఉప్పల్‌కలాన్, పరూర్‌నగర్‌లు. మొత్తం 40 గ్రామ పంచాయతీలలోను పన్ను వసూలు డిమాండ్ రు. 2.476 కోట్లు కోగా, యింతవరకు రు. 0.78 కోట్లు వసూలయ్యాయని ఆయన తెలిపారు.

తెలుగు చలనచిత్ర

వైభవం

అభిముత్యాల్లాంటి తెలుగు చలన చిత్రాల ప్రదర్శన

ఈ రోజు ప్రదర్శన

4-5-86 మానసవీణ

సమయం: సాయంత్రం 7 గంటలు

స్థలం: తెలుగు లలిత కళా తోరణం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాదు

ప్రవేశం: ఉచితం ★ అందరు ఆహ్వానితులు

ఆంధ్ర ప్రదేశ్ సమాచారము

తెలుగు సమాచారం.

యు. పి. లో అధికారులకు హెచ్చరిక

లక్నో, మే 3:

రాష్ట్రంలోని బారాబంకివద్ద ఏప్రిల్ 30 న సంభవించిన అల్లర్ల దృష్ట్యా 12 జిలాలలో తగు జాగ్రత్తలకై హెచ్చరికలు చేయబడినవి. శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అదేశాలు జారీ అయాయి.

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది!

మంచి శారీర సౌష్టవం గల ఫైటర్ చేసే సాహసకృత్యాలు మిమల్ని గగుర్పాటు కలిగిస్తాయి.

ప్రభాత్ 70mm

మొదటి వారమంతా రోజూ 4 ఆటలు

1-45 4-00 7-00 10-00

ది ఐరన్ హేండ్ బొక్సర్

అడ్వాన్సు బుకింగ్‌కై రద్దీ ఎక్కువగా వుంది. ఉ. 11-30 నుండి 1 గం. వరకు & సా. 4-30 నుండి 5-30 గం. మధ్య ముందుగా బుక్ చేసుకోండి. —ప్రసాద్ ఫిలిం రిలీజ్

హౌస్‌ఫుల్ కలెక్షన్లతో ప్రదర్శింపబడుతున్నది

షాలిమార్ ఎ/సి

రోజూ 4 ఆటలు

1-45 4.00 7-00 10-00

మీ కనుల విందుచేసే యాక్షన్, మీనుల విందైన సంగీతం మీకు చివరిదాకా అంతువట్టని నవ్వేన్ను నృష్టించే చిత్రం



అడ్వాన్సు బుకింగ్‌కై రద్దీ ఎక్కువగా వుంది. ఉ. 11-30 నుండి 1 గం. వరకు & సా. 4-30 నుండి 5-30 గం. మధ్య ముందుగా బుక్ చేసుకోండి. —వందన రిలీజ్

బాలల మాసపత్రిక "బాలరంజని" తప్పక చదవండి

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది

గొప్ప తారలు ఒకరిపై ఒకరు పోటీపడి నటించిన తమ్మని సంగీతమయ పూర్తి యాక్షన్ చిత్రం

"బేగానా"

కా॥ ధర్మేంద్ర, రతి అగ్నిహోత్రి, జుహీ చౌలా, దీప్తినావల్, రాజ్‌కిరణ్, అమ్రిష్‌పురి.

నేడు 4 ఆటలు

జమరుద్ ఎ/సి అజంతా

గోకుల్ ఎ/సి

11-30 2-45 6-00 9-00

షమా ఎ/సి 11-15 2-30 5-45 8-45

మిలన్ 70mm ఎ/సి రాజాడీలక్స్ సూరజ్ ఎ/సి

2-00 3-15 6-30 9-30

అడ్వాన్సు బుకింగ్: జమరుద్‌లో రోజూ మ. 12 నుండి 2 గం. వరకు మాత్రమే. మిగిలిన థియేటర్లలో రోజూ ఉ. 11 నుండి 1 గం. వరకు మాత్రమే —జగన్ విడుదల

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది!

ప్రేమ, త్యాగం మధ్య నలిగే గొప్ప కథా చిత్రం

జితేంద్ర, శ్రీదేవి మరియు పద్మినికొల్హాపురి కలిసి సృష్టిస్తున్న మహత్తర చిత్రం.

"సుహాగన్"

కా॥ జితేంద్ర, శ్రీదేవి, పద్మినికొల్హాపురి, తనూజ, శక్తికపూర్, అఫ్సాని, అడుకాఇరాని, దేవి జీనత్, కాదర్ ఖాన్, ప్రత్యేక తరహా పాత్రలో రాజ్‌బబ్బర్.

నేడు 4 ఆటలు

సప్న 35 ఎంఎం

11-30 2-45 6.00 9-00

ప్రశాంత్ ఎ/సి తిరుమల

11-30 2-45 5.45 8-45

షాం విమల్ 70mm & ఆషా ఎ/సి

12-15 3-30 6.30 9-30

అడ్వాన్సు: ఉ. 11 నుండి మ. 1 గం. వరకు నిరాశ చెందకుండుటకై ముందుగా బుక్ చేసుకోండి. —ఏకతా ఎంటర్ ప్రైజెస్ రిలీజ్ ప్రో వందన ఫిలిం

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

నేడు 52 వ రోజు

రోజూ 3 ఆటలు.

హెచ్చరిక: ఈ చిత్రమునకు సంబంధించిన పూర్తి వీడియో హక్కులన్నియూ మాకే చెందినవి. ఈ చిత్రమును ఏవరైనా ఎక్కడైనా వీడియోలో ప్రదర్శించిన ఎడల వారు సెక్షన్ 52 ఎ 64 ప్రకారం క్రిమినల్‌గా శిక్షార్హులు.

సుభాష్ ఎ/సి మహీరాబాదు 2-30 6-15 9-15

అంజలి (సికిందరాబాదు) (ఉదయం 11-30 గం.తు) రామకృష్ణ 70mm ఆబిడ్స్ ఉదయం 10-40 గం.తు

రామ్ (లాలాపేట) 2-30 6-15 9-15 రామా వరంగల్

సుందర్ ఖమ్మం (ఉదయం ఆటలు) నటరాజ్ విజయవాడ శ్రీనివాస్ (సిద్దిపేట)

నర్తకి మహబూబ్‌నగర్ నటరాజ్ నల్గొండ కవిత 70mm గోదావరిఖని

—నైజాం: సురేష్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్.

నేడే చూడండి! నేడే చూడండి!

నేడు 4 ఆటలు



సంధ్య 70mm ఎ/సి-హైదరాబాద్ 11-15 2-15 6.00 9.00

సురేష్ 70mm-సికింద్రాబాద్ 12-00 3-00 6-45 9-45

మీరాడీలక్స్ ఎ/సి-హైదరాబాద్ 11-15, 2.00 6.00 9.00

శోభన థియేటర్ ఎ/సి బాలానగర్ 12-00 2-45 6-45 9-45

కుమార్ 70mm-ఎ/సి కాచిగూడ రోజూ 2 ఆటలు ఉదయం 10-30 & మ. 1-30

ప్యారడైజ్ ఎ/సి-సికింద్రాబాద్ ఉదయం 10-30 గం.

నవీన్ వరంగల్లు శ్రీదేవి ఎ/సి హన్మకొండ సుందర్ ఎ/సి ఖమ్మం శకుంతల మిర్యాలగూడ

—దీప్తి పిక్చర్స్ ఫోన్ 73980 సి.సి.

నేడే చూడండి! నేడే చూడండి!

గమనిక: ఈ చిత్రంపై ప్రత్యేక రేడియో కార్యక్రమాన్ని రేపు ఉదయం హైదరాబాద్ వివిధ భారతి వాణిజ్య ప్రసార విభాగము నుండి వినగలరు.

నేడు 4 ఆటలు

వెంకటేశ 70 mm ఎ/సి-నారాయణగూడ 11.00 2.15 6.00 9.00

చిత్రాణి థియేటర్ సికింద్రాబాద్ 11-00 2-15 6-00 9-00

మీరా థియేటర్ ఎ/సి-హైదరాబాద్ 11-00 2-15 6-00 9-00

శ్రీదేవి ఎ/సి-దిలసుఖనగర్ 11-45

శీష్‌మహల్ అమీర్‌పేట 2-45 6-45 9-45

కమల్ టాకీస్ బాదర్‌హౌస్ 9-45

జోహార్ 70 mm ఎ/సి-దిల్‌సుఖ్‌నగర్ 11-30 3-00 6.30 9-30

సంధ్య 35 mm ఎ/సి-హైదరాబాద్ ఉదయం 11 గం.

వెంకటాపా ఎ/సి-వరంగల్

కాకతీయ 70 mm ఎ/సి-వరంగల్లు ఉదయం ఆటలు

అశోక్ ఎ/సి-హన్మకొండ

కిన్నెరసాని ఖమ్మం

—శ్రీ సాయిరాం ఫిలిం.